RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 189 శనివారం, నవంబర్ 15 2025, పేజీలు - 8 వెల : 3/-




# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ఘన విజయం

**హైదరాబాద్, నవంబర్ 14:** అందరూ ఊహించినట్లుగానే జూబ్లీహిల్స్‌లో వార్ వన్‌సైడ్ అయ్యింది.. సర్వేలు, ఎగ్జిట్ పోల్స్ చెప్పినదాని కంటే ఎక్కువ ఓట్ల మెజార్టీతో గెలుపొందారు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్. తన ప్రత్యర్థి.. బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు మాగంటి సునీతపై 24,729 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు మొదలు.. ప్రతి దశలోనూ నవీన్ యాదవ్ లీడ్‌లో నిలుస్తూ వచ్చారు. ఏ దశలోనూ ప్రత్యర్థులు నవీన్‌ను చేరింది లేదు. ఫలితంగా 10 రౌండ్లలో 24 వేల పైచిలుకు ఓట్లతో జూబ్లీహిల్స్ గడ్డపై జయకేతనం ఎగురవేశారు నవీన్ యాదవ్ ఎవరికెన్ని ఓట్లు వచ్చాయంటే.జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలకు సంబంధించి ఎన్నికల సంఘం అధికారిక ప్రకటన ప్రకారం.. నవీన్ యాదవ్ 24,729 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మొత్తంగా చూసుకుంటే.. కాంగ్రెస్ పార్టీకి 98,988, బీఆర్ఎస్ పార్టీకి 74,259, బీజేపీకి 17,061 ఓట్లు వచ్చాయి. అలాగే నోటాకు 924 ఓట్లు వచ్చాయి. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ రెండో స్థానంలో నిలవగా.. బీజేపీ డిపాజిట్ గల్లంతయ్యింది.ప్రతీ డివిజన్ కాంగ్రెస్‌దే జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలో మొత్తం 7 డివిజన్లు ఉండగా.. ప్రతీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీనే పైచేయి సాధించింది. ఒక్క షేక్ పేట్ డివిజన్‌లో మాత్రమే టఫ్



కాంపిటేషన్ కనిపించగా.. మిగిలిన అన్ని డివిజన్లలో ఏకపక్షంగా సాగిపోయింది. అన్ని డివిజన్ల ప్రజలు కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టారు. మొత్తం 7 డివిజన్ల ఓట్లను 10 రౌండ్లలో కౌంట్ చేశారు. ప్రతీ రౌండ్‌లోనూ కాంగ్రెస్ పార్టీకే మెజార్టీ లభించింది. ఫలితంగా 24,658 ఓట్ల భారీ మెజార్టీతో సునీతపై నవీన్ యాదవ్ గెలుపొందారు.ఫలించిన సీఎం రేవంత్ రెడ్డి వ్యూహం.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి వ్యూహం సూపర్ సక్సెస్ అయ్యింది. ఫలితంగా కాంగ్రెస్ అభ్యర్థి ఊహిం చని రీతిలో భారీ మెజార్టీతో గెలుపొందారు. ఎన్నికల ముందు వారం రోజుల వరకు కూడా కాంగ్రెస్‌లో తీవ్ర నైరాశ్యం కనిపిం చింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా నిరుత్సాహంగా కనిపించారు. కానీ, సరిగ్గా వారం రోజులు ముందు జూబ్లీహిల్స్ ఎన్నికలపై సమీక్ష నిర్వహించిన సీఎం.. తనదైన శైలిలో వ్యూహ రచన చేశారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై మం త్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. కీలక నేతలందరికీ డివిజన్ల వారీగా ప్రచార బాధ్యతలు అప్పగించారు. ఇంటింటి ప్రచారం చేపట్టారు. సీఎం సైతం రోడ్ షోలు, కార్నర్ మీటింగ్స్, సభలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించారు. తన ప్రచారంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేశారు. పోలింగ్ రోజున పోల్ మేనేజ్‌మెంట్ కూడా అద్భుతంగా చేయడంతో. విజయం మరింత సునాయాసంగా మారిందని చెప్పొచ్చు.

## జూబ్లీహిల్స్ ఓటర్లు విలక్షణ తీర్పు



**హైదరాబాద్, నవంబర్ 14:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటర్లు విలక్షణమైన తీర్పు ఇచ్చారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఎన్ని ఓటములు వచ్చినా .. కాంగ్రెస్ పార్టీ ప్రజల మధ్య మనుగడ సాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాలు శుక్రవారం వెలువడ్డాయి. ఈ ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్‌ను సీఎం రేవంత్ రెడ్డి సన్మానించి.. అభినందనలు తెలిపారు.అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పోలైన ఓట్లలో దాదాపు 51 శాతం కాంగ్రెస్‌కి, 38 శాతం ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌కు, 8 శాతం బీజేపీకి వచ్చాయన్నారు. దీని ద్వారా గత రెండేళ్ల తమ పాలనను ప్రజలు పరిశీలిస్తున్నట్లు స్పష్టమైందన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ ఇదే ఫలితాలు వస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో పార్టీ గెలుపుతో తమ బాధ్యత పెంచిందన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్‌లో తమకు సానుకూల ఫలితాలు రాలేదని ఈ సందర్భంగా సీఎం రేవంత్ గుర్తు చేశారు. ప్రజల మన పనితీరును గమనించి తీర్పు ఇచ్చారని చెప్పారు. హైదరాబాద్‌లో అనేక సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. అయితే తమపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందంటూ మండిపడ్డారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం ఎవరి పాత్ర వారు పోషిద్దామని ప్రతిపక్షాలకు ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.హైడ్రా, ఈగల్ వంటివి ప్రజల కోసం తీసుకు వచ్చామన్నారు. కానీ వాటిపైనే ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో ఈ విష ప్రచారం ఆపాలంటూ బీఆర్ఎస్‌కు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి బీఆర్ఎస్ అడ్డుతగులుతోందన్నారు. జూబ్లీహిల్స్‌లో తమ గెలుపు రెండేళ్ల పాలనకు ప్రతిఫలమని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ఇప్పటికైనా అర్థం చేసుకుని సహకరించాలంటూ బీఆర్ఎస్, బీజేపీలకు సీఎం రేవంత్ రెడ్డి హితవు పలికారు.

# ఎన్డీయే విజయోత్సాహం

## పార్టీ ప్రధానకార్యాలయానికి మోదీ

**న్యూఢిల్లీ:** బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే 200 సీట్లకు చేరువలో అఖండ విజయం నమోదు చేసుకోనుండటం, ఆ రాష్ట్రంలో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించడం ఖాయం కావడంతో పార్టీ శ్రేణుల్లో సంబరాలు మిన్నంటుతున్నాయి. విజయోత్సవ వేళ ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సాయ ంత్రం 6 గంటలకు విచ్చేయనున్నారు. పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తారు.శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల వరకూ ఈసీఐ వెబ్‌సైట్ గణాంకాలను బట్టి 197 సీట్లలో బీజేపీ ఆధిక్యంలో కొనసాగుతోంది. బీజేపీ 89 సీట్లలో గెలుపు ఖాయం చేసుకుంది. జేడీయూ 89, చిరాగ్ పాశ్వాన్ ఎల్జేపీ (రామ్‌విలాస్) 21 సీట్లలోనూ గెలుపు ఖరారు చేసుకున్నాయి. రాజ్యసభ ఎంపీ ఉపేంద్ర కుష్వాహ ఆర్ఎల్ఎం, కేంద్ర మంత్రి జితిన్ రామ్ మాంఝీ హెచ్ఏఎం (సెక్యులర్) చెరో 4 సీట్లలో



ఆధిక్యత కొనసాగిస్తున్నాయి.ఎన్డీయే హవాలో విపక్ష మహాగఠ్‌బంధన్ కొట్టుకుపోయినట్టు ఫలితాలు వెలువడుతున్నాయి. రాష్ట్రీయ జనతా దళ్ 30 సీట్లలో గెలుపు అవకాశాలను పదిలం చేసుకోగా, కాంగ్రెస్, వీఐపీ పార్టీలు ఖాతా తెరవడమే కష్టంగా ఉన్నట్టు ట్రెండ్స్ వెలువడుతున్నాయి. కౌంటింగ్ ప్రతిదశలోనూ విపక్ష మహాగఠ్ బంధన్‌పై ఎన్డీయే ఆధిపత్యం కొసాగుతూ వచ్చింది. తుది ఫలితాలు సాయంత్రానికల్లా వెలువడే అవకాశాలున్నాయి., ఎన్డీయే 205 సీట్లలో సత్తా చాటుతోంది. మహాగఠ్ బంధన్ 31 సీట్లలో ముందంజలో ఉంది.బీజేపీ 95 సీట్లలో గెలుపును ఖాయం చేసుకుని రాష్ట్రంలో ఏకైక పెద్ద పార్టీగా అవతరించనుండగా, జేడీయూ 82 సీట్లలోనూ, ఎల్జేపీ 19, హెచ్ఏఎం 5, ఆర్ఎల్ఎం 4 సీట్లలో గెలుపును ఖాయం చేసుకున్నాయి. విపక్ష ఆర్జేడీ 26, కాంగ్రెస్ 3, వామపక్షాలు 2 సీట్లలో గెలుపును ఖాయం చేసుకోగా, తొలిసారి ఎన్నికల బరిలోకి దిగిన ప్రశాంత్ కిషోర్ జన్ సురాజ్ పార్టీ ఖాతా కూడా తెరిచే అవకాశాలు కనిపించడం లేదు. ఏఐఎంఐఎం 6, ఇతరుల ఒక స్థానంలో గెలుపునకు మార్గం సుగమం చేసుకున్నా యి.దూసుకెళ్లిన జేడీయూ ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆయన టీమ్ గట్టి సపోర్ట్ ఇవ్వడం జేడీయూ విజయావకాశాలను మరింత మెరుగుపరిచింది. 2020లో కేవలం 40 సీట్లలో గెలిచిన జేడీయూ ఈసారి 80కి పైగా సీట్లలో సత్తా చాటుతోంది. సీపీఐ ఎంఎల్ నాలుగు స్థానాల్లోనూ, సీపీఎం ఒక సీటులోనూ ఆధిక్యం కొనసాగిస్తున్నాయి

## 17న తెలంగాణ కేబినెట్ సమావేశం



**హైదరాబాద్ :** ఈ నెల 15వ తేదీ జరగాల్సిన కేబినెట్ సమావేశం 17వ తేదీకి వాయిదా పడింది. ఈ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇప్పటికే కేబినెట్ సమావేశం మూడుసార్లు వాయిదా పడింది. ఈ నెల 7వ తేదీన కేబినెట్ సమావేశం ఉంటుందని ప్రకటించారు. కానీ కేబినెట్ మీటింగ్‌ను 12వ తేదీకి, మళ్లీ 15వ తేదీకి వాయిదా వేస్తూ వచ్చారు. ఇవాళ సీఎం మాట్లాడుతూ. 17వ తేదీన కేబినెట్ సమావేశం ఉంటుందని చెప్పారు. కేబినెట్‌లో స్థానిక సంస్థల ఎన్నికపై నిర్ణయం తీసుకుంటామన్నారు. మంత్రులం దరితో చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటామనిసీఎం రేవంత్ రెడ్డి చెప్పారు.

## దేశానికి గ్రోత్ ఇంజన్‌గా ఏపీ

**విశాఖపట్నం ,నవంబరు14 :** దేశానికి గ్రోత్ ఇంజన్‌గా ఏపీ, ఏపీకి గ్రోత్ కారిడార్‌గా విశాఖపట్నం తయారవు తున్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. శుక్రవారం విశాఖపట్నంలోని సీఐఐ పెట్టుబడుల సదస్సులో మంత్రి నారా లోకేష్ పాల్గొని ప్రసంగించారు. అమరావతి నిర్మాణం, విశాఖ అభివృద్ధిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరుగులు పెట్టిస్తున్నారని ఉద్ఘాటించారు.ఏపీకి వచ్చే పెట్టుబడులకు అనుమతులు, భూములు కేటాయించి



త్వరితగతిన ఉత్పత్తి దశకు చేరుకునేలా చేయూత ఇస్తున్నామని స్పష్టం చేశారు. ఏపీలో, కేంద్రంలో డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్లు ఉన్నాయని నొక్కిచెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెడితే వాటిని ప్రభుత్వ పెట్టుబడులుగా భావించి వారందరికీ అండగా నిలుస్తున్నామని మాటిచ్చారు. 2.4 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందడానికి కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ సహకరిస్తున్నారని మంత్రి నారా లోకేష్, పేర్కొన్నారు.ఎయిర్ క్రాఫ్ట్ తయారీని కూడా ఏపీకి తీసుకువస్తాం: రామ్మోహన్ నాయుడుప్రధానమంత్రి నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వంటి విజనరీ లీడర్ల నేతృత్వంలో భారతదేశం, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా ముందడుగు వేస్తున్నాయని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. గత కొన్ని నెలలుగా ఏపీలో కీలకమైన మౌలిక సదుపాయాల కల్పన వేగంగా జరుగుతోందని ఉద్ఘాటించారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మాణం అవుతున్నాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఏడు ఆపరేషన్ ఎయిర్ పోర్టులు ఉన్నాయని.. కొత్తగా మరో ఏడు ఎయిర్ పోర్టులు నిర్మాణం చేస్తామని వివరించారు. ఏరోస్పేస్, ఎయిర్ క్రాఫ్ట్ తయారీని కూడా ఏపీకి తీసుకువస్తామని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

# సర్పంచ్ ఎన్నికల

## నోటిఫికేషన్‌కు లైన్ క్లియర్

**హైదరాబాద్:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విజయం అధికార కాంగ్రెస్ ప్రభుత్వానికి ఊహించని ఉత్సాహాన్ని, రాజకీయంగా కొత్త బలాన్ని ఇచ్చింది. ఈ గెలుపును పునాదిగా చేసుకుని.. ప్రభుత్వం ఇక స్థానిక సంస్థల ఎన్నికలకు పూర్తి స్థాయిలో సిద్ధమవుతున్నట్లు తెలుస్తో ంది. ముఖ్యంగా.. గ్రామీణ ప్రాంతాల్లో తమ పట్టును మరింత బలోపేతం చేసుకోవడానికి ఈ ఎన్నికలను ఒక సువర్ణావకాశంగా కాంగ్రెస్ భావిస్తోంది. ఈ మేరకు ఈ నెల 17వ తేదీన తెలంగాణ కేబినెట్ సమావేశం నిర్వహించనున్నారు. దీనిలో స్థానిక సంస్థల ఎన్నికలపై నిర్ణయం తీసుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి బీసీ (వెనుకబడిన తరగతుల) రిజర్వేషన్ల అంశం ప్రభుత్వం ముందు ఉన్న అతిపెద్ద సవాలుగా మారింది. గతంలో ప్రవేశపెట్టిన 42 శాతం బీసీ రిజర్వేషన్లకు చట్టపరమైన (లీగల్) సమస్యలు, అడ్డంకులు ఎదురవుతున్న నేపథ్యంలో.. అధికారులు మరో నివేదికను సిద్ధం చేశారు.




# బిహార్‌లో సుపరిపాలన, సామాజిక న్యాయం

**బిహార్ :** అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డీఏ సాధించిన భారీ విజయం సాధించిన నేపథ్యంలో ప్రధాని మోదీ శుక్రవారం కీలక వ్యాఖ్యలు చేశారు. ఇది సుపరిపాలన, అభివృద్ధి, ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయ స్ఫూర్తికి లభించిన విజయమని అభివర్ణించారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ ఎల్‌జేపీ (రామ్ విలాస్) అధినేత చిరాగ్ పాసవాన్, హెచ్ఏఎం నేత జితన్ రామ్ మాంఝీ, ఆర్ఎల్ఎం అధినేత ఉపేంద్ర కుశ్వాహాలకు మోదీ అభినందనలు తెలిపారు‘2025 అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డీఏకు చారిత్రాత్మకమైన, అపూర్వమైన విజయాన్ని అందించిన నా బిహార్ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ కృతజ్ఞతలు’ అని ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. ఈ అఖండ ప్రజాతీర్పు ప్రజలకు సేవ చేయడానికి, బిహార్ కోసం సరికొత్త సంకల్పంతో పనిచేయడానికి ఎన్‌డీఏను మరింత శక్తిమంతం చేస్తుందని ఆయన అన్నారు.‘ఎన్‌డీఏ రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం కృషి చేసింది.



# తెలంగాణలో భారీగా పెరగనున్న ఇంజినీరింగ్ కాలేజీ ఫీజులు

**హైదరాబాద్ :** తెలంగాణలో గత కొన్నాళ్లుగా ఇంజినీరింగ్ కాలేజీ యాజమాన్యాలు ఫీజులు పెంచాల్సిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ వస్తున్నాయి. దీనిపై సానుకూలంగా స్పందించిన సర్కార్ ఫీజుల పెంపుకు ఆమోదం తెలిపింది. అయితే ఇక్కడే ఓ ట్విస్ట్ ఉంది. అది ఏంటంటే.. కాలేజీల యాజమాన్యాలు తమ ఇష్టం వచ్చినట్లు ఫీజులు పెంచుకునేందుకు అవకాశం లేదు. కాలేజీల్లో అందుబాటులో ఉన్న విద్య నాణ్యత, ప్రమాణాలను బట్టి ఫీజు పెంపుపై నిర్ణయం తీసుకుంటారని స్పష్టం చేసింది. ఈక్రమంలో ఇంజినీరింగ్ ఫీజుల పెంపుపై కీలక పరిణామం చోటు చేసుకుంది. దీని ప్రకారం వచ్చే సంవత్సరం నుంచి ఇంజినీరింగ్ కాలేజీ ఫీజులు భారీగా పెరిగేందుకు అవకాశం ఉంది. ఆవివరాలు.రాష్ట్రంలో వృత్తి విద్యా కాలేజీలు అనగా.. ఇంజినీరింగ్, ఫార్మసీ, మేనేజ్‌మెంట్ తదితర కాలేజీలకు సంబంధించి ప్రతిపాదిత కొత్త ఫీజుల నివేదిక ప్రభుత్వం వద్దకు చేరింది. దీనిని తెలంగాణ ప్రవేశాలు, రుసుముల నియంత్రణ కమిటీ(టీఏఎఫ్ఆర్‌సీ) తయారు చేసింది. టీఏఎఫ్ఆర్‌సీ నిర్దేశించిన ఫీజులకు ప్రభుత్వం ఆమోదం తెలపాల్సి ఉంది. ఈ ఫీజులను ప్రభుత్వం అంగీకరిస్తే.. ఈమేరకు జీఓ జారీ చేస్తుంది.



## జూబ్లీహిల్స్ గెలుపుతో శంకర్ పల్లి పట్టణంలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

**- పాల్గొన్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య.**



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపొందినందుకు శుక్రవారం శంకర్ పల్లి పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో మున్సిపల్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. టపాకాయలు కాల్చి ఆనందించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య హాజరై ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధికి జూబ్లీహిల్స్ ఓటర్లు పట్టం కట్టారని తెలిపారు. నవీన్ యాదవ్ ను సుమారు 25 వేల ఓట్లతో గెలిపించినందుకు జూబ్లీహిల్స్ ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. జూబ్లీహిల్స్ లో సీఎం రేవంత్ రెడ్డి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో శంకర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేకూర్త గోవిందమ్మ గోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ కాశెట్టి చంద్రమోహన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, శంకర్ పల్లి మాజీ ఉపసర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాతా ప్రవీణ్ కుమార్, చేకూర్త గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## తండ్రి జ్ఞాపకంగా పంచాయతికి వైకుంఠ రథం బహుకరణ

**- వరగంటి మల్లారెడ్డి**



**మనోహరాబాద్ : వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** గ్రామానికి సేవ చేయాలని సంకల్పం తో మనోహరాబాద్ మండలం కాళ్లకల్ గ్రామానికి చెందిన నాయకులు వరగంటి మల్లారెడ్డి తన తండ్రి వరగంటి కృష్ణా రెడ్డి జ్ఞాపకార్థం గ్రామ పంచాయతి కి వైకుంఠ రథం బహుకరణ చేశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పంచాయతి కార్యదర్శి కి, సిబ్బంది గ్రామస్తుల సమక్షంలో అందచేశారు. అదేవిదంగా వైకుంఠ రథం తో పాటు, ఫోన్ ను కార్యదర్శి కి అందచేశారు. ఈ కార్యక్రమం నాయకులు శ్రీనివాస్ గౌడ్, గోపాల్ పంచాయతి సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గెలుపోటములు దాటి ప్రపంచ చరిత్రలో నిలిచినా పార్టీ బి ఆర్ ఎస్ పార్టీ., నాయకుడు కేసీఆర్


**- సాయినాథ్ గౌడ్.**

**- కుప్పిగంతులు కాదు నిశ్చలత్వం, నికర్సైనా నాయకుడు కేసీఆర్ సాయినాథ్ గౌడ్.**



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్**/మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ వర్డ్ సభ్యులు సాయినాథ్ గౌడ్ జూబ్లిహిల్స్ ఎన్నికలపై స్పందించారు. కాంగ్రెస్ పార్టీ ఈ చిన్నపాటి ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తేలిక పాటి ఓట్లతో గెలిచినంతమాత్రనా కాంగ్రెస్ పార్టీ నాయకులు కుప్పిగంతులు వేస్తున్నారు. ఇలాంటి ఉపఎన్నికలు కేసీఆర్ నాయకత్వం లో కోకొల్లలు ప్రతి ఎన్నికలో గెలుపును,ఓటమిని సరిసమానంగా తీసుకోవడం లో బిఆర్ఎస్ పార్టీ కి వెన్నతో పెట్టిన విద్య. టివి లో, సోషల్ మీడియాలో, వార్త కథనాలలో చాలా వరకు దొంగా ఓట్లు చాలా వరకు బయట పడ్డా విషయం రాష్ట్ర ప్రజలకు తెలిసినా విషయం.ఎంతవరకు సమంజసంగా ఎన్నికలు జరిగాయి అన్నది ప్రజానికి తెలుసు అన్నా విషయం కాంగ్రెస్ పార్టీ నేతలు, నాయకులు గమనించాలని,. ఏది ఎమైన ఎన్నికలో పాల్గొన్నా ప్రతీ ఒక్క ఓటరు కు బిఆర్ఎస్ పార్టీ నాయకులు సాయినాథ్ గౌడ్ ధన్యవాదాలు తెలియజేసారు.

## మేడారం జాతరకు స్పెషల్ బస్సులు : ఆర్ఎం డి.విజయభాను



**హనుమకొండ, నవంబర్ 14:** తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధిచెందిన మేడారం జాతరకు భక్తులందరూ సమ్మక్క-సారలమ్మ దేవతలను దర్శించుకుని మొక్కులను సమర్పించుకునేందుకు ఆర్టీసీ వరంగల్ రీజియన్ నుంచి స్పెషల్ బస్సులను నడిపిస్తున్నట్లు రీజినల్ మేనేజర్ డి.విజయభాను తెలిపారు. జనవరి 25 నుంచి ఫిబ్రవరి 1 వరకు జరిగే సమ్మక్క సారలమ్మ మేడారం జాతర సందర్భంగా వరంగల్ రీజియన్ భక్తుల సౌకర్యార్థం హనుమకొండ నుంచి మేడారంకు ప్రత్యేక బస్సులు ఈనెల 16(ఆదివారం) నుంచి నడపడం జరుగుతుందన్నారు.ఉదయం 6 గంటల నుంచి భక్తుల రద్దీకనుగుణంగా మేడారంకు బస్సులు నడపబడుతుందని, మేడారం ప్రత్యేక బస్సుల ఆపరేషన్ నిర్వహణకు హనుమకొండ బస్టేషన్‌లో ఆర్టీసీ అధికారులు 24 గంటలు ప్రయాణికుల సేవలకు అందుబాటులో ఉంటారని, అన్ని ఎక్స్??ప్రెస్, పల్లెవెలుగు బస్సులలో మహిళలకు, ఆడపిల్లలకు మహాలక్ష్మి పథకం వర్తిస్తుందన్నారు. ఉచిత ప్రయాణానికి అనుమతించబడుతుందని కావున మేడారం జాతరకు వెళ్లే భక్తులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకొని సురక్షితంగా వారి మొక్కలను తీర్చుకోగలరని కోరారు.

## ఎంఆర్ఈఎం కళాశాలలో అంతర్ జిల్లా వాలీబాల్ టోర్నీ ప్రారంభం

**- క్రీడలు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా చేస్తాయి**






**మేడ్చల్ వాస్తవ తెలంగాణ.** తెలంగాణ వచ్చిన 12సంవత్సరాల నుండి గత ప్రభుత్వాలు క్రీడా రంగానికి కేటాయించన బడ్జెట్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడారంగ అభివృద్ధికి దాదాపు 800 కోట్ల బడ్జెట్ ను కేటాయించారని తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ కార్పొరేషన్ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు. మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని కిష్టాపూర్ లో గల మల్లా రెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ అండ్ మేనేజ్మెంట్ సైన్సెస్(ఎం ఆర్ ఈ ఎం) కళాశాలలో ప్రారంభమైనటువంటి అంతర్ జిల్లా ఎనిమిదవ సిరీస్ మహిళలు, పురుషులు 2025 వాలీబాల్ పోటీల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన అనంతరం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ కార్పొరేషన్ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని జిల్లాలలో క్రీడా మైదానాలను కేటాయించిన బడ్జెట్ తో పునరుద్ధరిస్తున్నామని తెలిపారు. గ్రామస్థాయి లో ఒకటి నుండి రెండు ఎకరాల స్థలంలో క్రీడ మైదానాలను ఏర్పాటు చేస్తామని. దీని ద్వారా యువకులు చెడు వ్యసనాలకు బానిసలుగా మారకుండా క్రీడలపై దృష్టి పెట్టి మంచి మార్గంలో వెళ్లే అవకాశాలు ఉంటాయని అన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు మానసిక, శారీరకంగా దృఢంగా ఉండేందుకు ఉపయోగపడతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ వేముల మల్లారెడ్డి, కార్యదర్శి వేముల కృష్ణారెడ్డి, మేడ్చల్ జోన్ ఎసిపి శంకర్ రెడ్డి, తెలంగాణ ఒలంపిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.మల్లారెడ్డి, తెలంగాణ వాలీబాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రమేష్, ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద విజయోత్సవ సంబరాలు

**- మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ**






**మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో మేడ్చల్ మున్సిపాలిటీ,ఉమ్మడి మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి విచ్చేసి ఆనందోత్సాహాల మధ్య బాణాసంచా కాల్పులతో హోరెత్తించి,మిఠాయిలు పంచుకోవడం జరిగింది.ఈ సందర్భంగా మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ,రాష్ట్ర మంత్రివర్గం ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, పార్లమెంటు సభ్యులు,వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు,జిల్లా అధ్యక్షులు నాయకులు,కార్యకర్తల సహకారంతో ఎంతగానో శ్రమించి ప్రజల ఆదరాభిమానాలు చూరగొని జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఓటరు మహాశయులు,ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్ అన్న విజయం సాధించామని,ఎమ్మెల్యేగా గెలుపొందిన నవీన్ యాదవ్ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేసి,వారి గెలుపునకు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసిన మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ,ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుర్గం శివ శంకర్ ముదిరాజ్ మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్లు కౌడే మహేష్ కురుమ,జాకట దేవరాజ్,మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓ బి సి సెల్ అధ్యక్షులు గువ్వ రవి ముదిరాజ్,తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ల ఫోరం మాజీ అధికార ప్రతినిధి గరిశల సురేందర్ ముదిరాజ్,మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోమారం రమణా రెడ్డి,ఎల్లంపేట్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రవల్లి విఘ్నేష్వర్ రెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి,ఎల్లంపేట్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగరాజు గౌడ్,ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజీవరావు బర్ల సంతోష్ ముదిరాజ్, రామన్నగారి సంతోష్ గౌడ్,సల్ల వెంకటేష్ యాదవ్,వినోద్ గౌడ్,బట్టు మధు,పత్తి శంకర్, దుబ్బ రామస్వామి ముదిరాజ్ అవినాష్,సయ్యద్ అఖిల్ మహ్మద్ రంజు,మహ్మద్ అక్రం, సాలం,శ్రీకాంత్,రంజిత్,శేఖర్,వెంకటేష్, మురళి,సావిత్రి మేడ్చల్ మున్సిపాలిటీ,ఉమ్మడి మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,యువకులు,మహిళలు పాల్గొన్నారు.

## నాలెడ్జ్ ఐకాన్ స్కూల్ లో అతి ఘనంగా జరిగిన బాలల దినోత్సవ వేడుకలు

**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు**




కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సూరారంలో గల నాలెడ్జ్ ఐకాన్ స్కూల్ లో బాలల దినోత్సవ వేడుకలను అతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాచిన్నారుల ఆట పాటలతో రంగు రంగుల వేషధారణలతో అలరించారు. అక్కడ ఒక పండుగ వాతావరణంలా మారింది.చిన్నారుల పై నెహ్రూ అపారమైన ప్రేమను గుర్తుచేసుకుంటూ, ఆయన జయంతిని సంతోషంతో జరుపుకున్నారు. టెడ్డి బేర్ వేషధారణలో వచ్చిన విద్యార్థులు అందరి దృష్టిని ఆకర్షించారు. నృత్యాలు, పాటలు, ప్రసంగాలు వంటి ఆకట్టుకునే ప్రదర్శనలు కార్యక్రమానికి మరింత ఆనందాన్ని చ్చాయి.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ యం.వై. రాజేశ్ కుమార్ మాట్లాడుతూ,అందరూ అనుభవించే బాల్యం.. భగవంతుడు ఇచ్చిన ఓ అమూల్యమైన వరం. అభం శుభం తెలియని ఆ పసి మనసులు పూతోటలో అప్పుడే పరిమళించిన పువ్వులు. అందుకు సూచకంగా ప్రపంచవ్యాప్తంగా ఆయా దేశాలలో బాలల దినోత్సవంలు జరుపుకుంటారు. అలాగే మనదేశంలోనూ బాలల దినోత్సవం జరుపుకుంటారు. మన దేశంలో ప్రతి సంవత్సరం నవంబరు 14 న బాలల దినోత్సవం జరుపుకుంటాము. “ప్రతి పిల్లలో అపారమైన ప్రతిభ దాగి ఉంటుంది. ఆ ప్రతిభ వెలుగులోకి రావడానికి ఇలాంటి సంబరాలు, సృజనాత్మక వేదికలు ఎంతో అవసరం. మా పాఠశాలలో చదువుతో పాటు విలువల్ని, ఆనందానుభూతిని పంచే కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నాం” అని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు కలిసి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. చివరగా విజ్ఞానంతో పాటు చిరునవ్వులు పంచే బాలల దినోత్సవం విద్యార్థులకు చిరస్మరణీయంగా నిలిచింది.

## శంకర్ పల్లి లిటిల్ స్టార్స్ హైస్కూల్లో ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు






**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** శంకర్ పల్లి పట్టణంలోని లిటిల్ స్టార్స్ హై స్కూల్ లో శుక్రవారం జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక కూరగాయల మార్కెట్లో గల నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రాఫిక్ సిఐ సతీష్ పాల్గొన్నారు. పాఠశాల కరస్పాండెంట్ సంజీత్ కుమార్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలు నుండి శంకర్ పల్లి కూరగాయల మార్కెట్లో గల నెహ్రూ విగ్రహానికి లిటిల్ స్టార్స్ హై స్కూల్ విద్యార్థులు మాత్రమే తప్పకుండా చిల్డ్రన్స్ డే ను పురస్కరించుకొని నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేస్తూ వస్తున్నారని తెలిపారు. చాచా నెహ్రూ కు పిల్లలంటే చాలా ఇష్టమని అన్నారు. అందుకే నెహ్రూ జయంతిని చిల్డ్రన్స్ డే గా జరుపుకుంటున్నామని చెప్పారు. చిన్నపిల్లలు కల్మషం లేని మనసుతో ఉంటారని, అందుకు చిన్నపిల్లలంటే తనకు చాలా ఇష్టమని నెహ్రూ అనేవారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ స్వర్ణలత, ఉపాధ్యాయులు ఆనంద్ కుమార్, ఇందిరా, జయశ్రీ విద్యార్థులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టిన జూబ్లీహిల్స్ ప్రజలు

**- కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్**



**కంటోన్మెంట్ వాస్తవ తెలంగాణ డైలీ న్యూస్15/.** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించిన నేపథ్యంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆధ్వర్యంలో ఎర్రగడ్డ డివిజన్ లో పనిచేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఈరోజు పికెట్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకుని ఎమ్మెల్యే శ్రీగణేష్ ను ప్రత్యేకంగా అభినందించి, ఆనందోత్సాహాల మధ్య బాణాసంచా కాల్పులతో హోరెత్తించి, మిఠాయిలు పంచుకున్నారు.సంబురాల అనంతరం ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర మంత్రి వర్గం, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్లమెంటు సభ్యులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు నాయకులు , కార్యకర్తల సహకారంతో అహెూరాత్రులు శ్రమించి ప్రజల ఆదరాభిమానాలు చూరగొని జూబ్లీహిల్స్ లో విజయం సాధించామని అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

**- జూబ్లీహిల్స్ ప్రజలు బిఆర్ఎస్ పార్టీ తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టినందుకు కృతజ్ఞతలు**

**- ఈ విజయంతో మా బాధ్యత మరింత పెరిగింది**

**- కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధికి, బిఆర్ఎస్ పార్టీ తప్పుడు ప్రచారానికి మధ్య జరిగిన ఎన్నికలు ఇవి**

**- జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి వైపు నిలిచినందుకు వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను**

**- పదేళ్లు అధికారంలో ఉండి జూబ్లీహిల్స్ ప్రజలను వంచించిన బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు**

**- జూబ్లీహిల్స్ ఎన్నికలలో బీఆర్ఎస్ వాళ్లు కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఏ అభివృద్ధి జరగలేదని తప్పుడు ప్రచారాలు చేశారు**

**- నేను గాంధీభవన్ లో, జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో జీవోలతో సహా సాక్ష్యాలను చూపించి 6 వేల కోట్ల రూపాయల నిధులను తీసుకువచ్చానని చెప్పడంతో తోక ముడిచి పారిపోయారు**

**- గౌరవ ముఖ్యమంత్రి కూడా ఎన్నికల ప్రచారంలో కంటోన్మెంట్ నియోజకవర్గానికి నా కృషితో వచ్చిన నిధులను ప్రజలకు చెప్పి జూబ్లీహిల్స్ లో కూడా అదే విధంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు**

ముఖ్యమంత్రి మాటలను జూబ్లీహిల్స్ ప్రజలు విశ్వసించి కాంగ్రె స్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించారు ఇప్పటికైనా బిఆర్ఎ స్ నాయకులు బుద్ధి తెచ్చుకుని తప్పుడు ప్రచారాలను మానుకోవాలని నా సలహాగత పది ఏళ్లలో కంటోన్మెంట్ నియోజ కవర్గానికి ఒక్క రూపాయి తీసుకురాని నాయకులు కూడా నేడు తప్పుడు మాటలు మాట్లాడుతున్నారు ఎమ్మెల్యేగా గెలిచిన 16 నెలల్లోనే ఇన్ని నిధులు తీసుకువస్తే భవిష్యత్తులో నియోజకవర్గాన్ని ఏ మేరకు అభివృద్ధి చేస్తామో ముందు ముందు మీరే చూస్తారు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించిన జూబ్లీహిల్స్ ప్రజలకు మరొక్కసారి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఈ సంబురాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జంపన ప్రతాప్, ముప్పిడి మధుకర్, బద్రీనాథ్ యాదవ్, సంతోష్ యాదవ్, అరవింద్ యాదవ్, గౌరీ శంకర్, బల్వంత్ రెడ్డి, నరేష్, మహేష్,సరిత, భవాని, ధనలక్ష్మి,ధనశ్రీ, గోమతి, పాల్గొన్నారు

# తూప్రాన్ గీతా స్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు





**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** తూప్రాన్ పట్టణంలోని గీతా స్కూల్ లో శుక్రవారం రోజున బాలల దినోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించరు, చిన్నారులతో నెహ్రూ వేషధారణ ,నృత్యాలు, పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ పి.రామాంజనేయులు, చైర్ పర్సన్ పి. ఉష బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు రాఘవేందర్ గౌడ్, నారాయణ ప్రిన్సిపాల్ప్రేమ్‌రాజ్,ఇంచార్జి ప్రిన్సిపాల్‌రాజేశ్వర్‌మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అంచనాలు తారుమారు చేసినా కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ నవీన్ యాదవ్ గెలుపు

**- సంబరాలల్లో నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి.**





**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ, నవీన్ యాదవ్ గెలుపును పటకులు కాల్చి, విజయ ద్వానాలతో పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. రాబోయే రోజుల్లో నాగారం మున్సిపాలిటీ లో కూడా కాంగ్రెస్ పార్టీ విజయ కేతనం ఎగరవేస్తుంది అని నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమం లో నాగారం మున్సిపాలిటీ మాజీ సర్పంచ్ గూడూరు అశోక్ కుమార్ గౌడ్, మామిండ్ల మల్లేష్ యాదవ్, మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు ర్యాల అనిల్ యాదవ్ ,మాదిరెడ్డి వెంకట్ రెడ్డి, సూర్వి శ్రీనివాస్ గౌడ్,పంగ హరిబాబు,అన్నం రాజు సురేష్, సీనియర్ నాయకులు చిన్నం రాజు సతీష్ గౌడ్, జె ఎన్ పి పార్టీ అధ్యక్షుడు చిట్యాల శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపాలిటీ కౌన్సిల్ సభ్యులు హమ్మద్ షఫీ,బి సి నాయకులు శ్రీనివాస్ గౌడ్, కొండల్ రెడ్డి, మాజీ వర్డ్ సభ్యులు ముక్క శ్రీనివాస్ యాదవ్,ఎస్ సి సెల్ అధ్యక్షులు పంగా సంతోష్,మరియు ర్యాల సన్నీ యాదవ్, బొల్లబోయిన సత్యనారాయణ,మరియు మైనారిటీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కీసర ధయర ఎన్వీఎస్ ప్రభాకర్ వ్యవసాయ క్షేత్రం లో కార్తీక మాసం శివరదా, పూజా కార్యక్యక్రమం







**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ కీసర దయారా గ్రామంలో ఎన్ వి ఎస్ ప్రభాకర్ తన వ్యవసాయ క్షేత్రంలో కార్తీక మాసం సందర్భంగా శివారాధన,గో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కార్తీక వన భోజనల ఏర్పాటు చేశారు. శివారాధన లలిత సహస్ర నామాలు విష్ణు సహస్రనామలు ఉసిరి చెట్టు కింద దీపాలు,లలితా సంగీతం కార్యక్రమం మరియు వనభోజనాలు ఏర్పాటు లో ఆధ్యాత్మికం శోభా వెల్లువిరిసాయి. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు ఎస్ ఎస్ సి సభ్యులు మచ్చ. లక్ష్మణ్ గౌడ్, డి నాదం, ఉప్పల్ అసెంబ్లీ మీడియా సెల్ కన్వీనర్ తాళ్ల ఆనంద్ గౌడ్ డివిజన్ ఉపాధ్యక్షులు దూడల రామకృష్ణ గౌడ్. పాల్గొన్నారు.

# ఐడియల్ హై స్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**- ముఖ్యఅతిథిగా తూప్రాన్ :డిఎస్పి నరేందర్ గౌడ్**





**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** తూప్రాన్ పట్టణంలోని ఐడియల్ హై స్కూల్ లో ఘనంగా నిర్వహించిన బాలల దినోత్సవవేడుకలకు ముఖ్యఅతిథిగా తుప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ పాల్గొని జ్యోతి ప్రజ్వలనజ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు, ఈ సందర్భంగాచిన్నారుల ఆట పాటలతో రంగు రంగుల వేషధారణలతో అలరించారు. ఐడియల్ స్కూల్ వారు ఏర్పాటు చేసిన ఏర్పాటులతో ఒక పండుగ వాతావరణ ఒలా మారింది. చిన్నారుల పై చాచా నెహ్రూ కు ఉన్న అపారమైన ప్రేమను గుర్తుచేసుకుంటూ, ఆయన జయంతిని సంతోషంతో జరుపుకున్నారు. చిన్నారులు పలు వేషధారణలో వచ్చిన విద్యార్థులు అందరి దృష్టిని ఆకర్షించారు. నృత్యాలు, పాటలు, ప్రసంగాలు వంటి ఆకట్టుకునే ప్రదర్శనలు కార్యక్రమానికి మరింత ఆనందాన్నిచ్చాయి. ఈ సందర్భంగా డీఎస్పీ నరేందర్ గౌడ్, పాఠశాల కరస్పాండెంట్ స్వరూప్ రెడ్డి, డైరెక్టర్ రిషబ్ రెడ్డి, లు మాట్లాడుతూ,అందరూ అనుభవించే బాల్యం.. భగవంతుడు ఇచ్చిన ఒక అమూల్యమైన వరమని. అభం శుభం తెలియని ఆ పసి మనసులు పూతోటలో అప్పుడే పరిమళించిన పువ్వులు. అందుకు సూచకంగా ప్రపంచవ్యాప్తంగా ఆయా దేశాలలో నవంబర్ 14 న బాలల దినోత్సవంగా జరుపుకుంటారు. అలాగే మనదేశంలోనూ బాలల దినోత్సవం జరుపుకుంటారు. మన దేశంలో ప్రతి సంవత్సరం నవంబరు 14 న బాలల దినోత్సవం జరుపుకుంటాము. "ప్రతి విద్యార్థి లో అపారమైన ప్రతిభ దాగి ఉంటుంది. ఆ ప్రతిభ వెలుగులోకి రావడానికి ఇలాంటి సంబరాలు, సృజనాత్మక వేదికలు ఎంతో అవసరమని మా పాఠశాలలో చదువుతో పాటు విలువల్ని, ఆనందానుభూతిని పంచే కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నాం" అని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు కలిసి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహి ంచారు. చివరగా విజ్ఞానంతో పాటు చిరునవ్వులు పంచే బాలల దినోత్సవం విద్యార్థులకు చిరస్మరణీయంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శివానందం, పాఠశాల ప్రిన్సిపాల్ రజిని,ఉపాధ్యాయులు,విద్యార్థులువారితల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఈ మాత్రం ఉపఎన్నిక గెలుపుతో కాంగ్రెస్ పార్టీ కుప్పిగంతులు

**- కుప్పిగంతులు కాద .నిశ్చలత్వం, నికర్సైనా నాయకుడు కేసీఆర్ పార్టీ బిఆర్ఎస్ పార్టీ సాయినాథ్ గౌడ్.**



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ వర్డ్ సభ్యులు సాయినాథ్ గౌడ్ జూబ్లిహిల్స్ ఎన్నికలపై స్పందించారు. కాంగ్రెస్ పార్టీ ఈ చిన్నపాటి ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తేలిక పాటి ఓట్లతో గెలిచినంతమాత్రనా కాంగ్రెస్ పార్టీ నాయకులు కుప్పిగంతులు వేస్తున్నారు. ఇలాంటి ఉపఎన్నికలు కేసీఆర్ నాయకత్వం లో ఉప ఎన్నికలు కోకొల్లలు ప్రతి ఎన్నికలో గెలుపును,ఓటమిని సరిసమానంగా తీసుకోవడం లో బిఆర్ఎస్ పార్టీ కి వెన్నతో పెట్టిన విద్య. టివి లో, సోషల్ మీడియాలో, వార్త కథనాలలో చాలా వరకు దొంగా ఓట్లు చాలా వరకు బయట పడ్డాయన్నా విషయం రాష్ట్ర ప్రజలకు తెలిసిన విషయం.ఎంతవరకు సమంజసంగా ఎన్నికలు జరిగాయా,అన్నది ప్రజానికి తెలుసు అన్నా విషయం కాంగ్రెస్ పార్టీ నేతలు, నాయకులు గమనించాలని,. ఏది ఎమైన ఎన్నికలో పాల్గొన్నా ప్రతీ ఒక్క జూబ్లిహిల్స్ ఓటరు కు బిఆర్ఎస్ పార్టీ నాయకులు సాయినాథ్ గౌడ్ ధన్యవాదాలు తెలియజేసారు.

# బీహార్ ఎన్నికల్లో అఖండ విజయం ఏఎన్డి సొంతం

**- నాగరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో బిజెపి సంబరాలు**






**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ. బీహార్ రాష్ట్రం లో ఎన్నికల ఫలితాలు చూస్తుంటే నరేంద్ర మోడీ పట్ల ప్రజలు విశ్వాసం మరింత పెరిగి నందున నరేంద్ర మోడీ మరింత బాధ్య త యుతంగా భారతదేశంలో ఏకతాటిపైకి తేవడానికి సమిష్టి కృషి చేస్తున్నారు. అలాగే రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కూడా సత్తా చాటుతామని చంద్రరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలియజేశారు. నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశం లో రైతాంగాన్ని , శ్రామిక రంగాన్ని, మహిళా శక్తి, దేశ ఆర్థిక వ్యవస్థను బలోపితం చేయడం లో నరేంద్ర మోడీ స్టటజీ తో బీహార్ ఎన్నికల్లో విజయ సూచిక అని నాగారం మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు నాగరాజు యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్ర రెడ్డి మాజీ ఎక్స్ జడ్పిటిసి మునిగంటి సురేష్, రవీందర్ రెడ్డి, నక్కా శ్రీనివాస్ గౌడ్,జూపల్లి నరేష్, పోతాం శెట్టి వెంకటేశ్వరరావు, జాంగా రెడ్డి, వెంకటేష్ మరియు జిల్లా సీనియర్ నాయకులు మున్సిపల్ కార్యకర్తలు పెద్ద ఎత్తు న పాల్గొనడం జరిగింది.

# నవీన్ యాదవ్ గెలుపుతో కాంగ్రెస్ ప్రజాపాలనకు పట్టం కట్టినా జూబ్లిహిల్స్ ప్రజలు ఎంపిఆర్

**- కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజాల పార్టీ. విఠల్ నాయక్**

**కప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ గెలుపు తో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనకు పట్టం కట్టారని, ప్రతిపక్ష లకు చుక్కలు చూపించి ప్రజా సేవకుడికి అధికారం అందించారని ఉప్పల్ ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ మందుముల పరమేశ్వర్ రెడ్డి అన్నారు. ప్రజలకు రేవంత్ రెడ్డి పాలన, ఇచ్చినా మాటకు కట్టుబడ్డ ప్రజా నాయకుడు రేవంత్ రెడ్డి కి నూటికి నూరు మార్కులు వేసి జూబ్లిహిల్స్ ప్రజలు ప్రతిపక్షాల నోర్లు మూయించారు అని మందుముల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. మరో పది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారం లో ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ కి ప్రజాధారణ ను చూసి ప్రతి ప్రతిపక్షాలు చూసి నోరెళ్ళబెట్టయని మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ వైస్ ఛైర్మన్ విఠల్ నాయక్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజా పార్టీ అని విఠల్ నాయక్ అన్నారు.






# బీహార్ ఎన్నికల్లో అఖండ విజయం బీజేపీ ఎన్డిఏ కూటమి సొంతం

**- నాగరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో బిజెపి సంబరాలు**





**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ. బీహార్ రాష్ట్రం లో ఎన్నికల ఫలితాలు చూస్తుంటే నరేంద్ర మోడీ పట్ల ప్రజలు విశ్వాసం మరింత పెరిగి నందున నరేంద్ర మోడీ మరింత బాధ్యత యుతంగా భారతదేశంలో ఏకతాటిపైకి తేవడానికి సమిష్టి కృషి చేస్తున్నారు. అలాగే రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కూడా సత్తా చాటుతామని చంద్రరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలియజేశారు. నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశం లో రైతాంగాన్ని , శ్రామిక రంగాన్ని, మహిళా శక్తి, దేశ ఆర్థిక వ్యవస్థను బలోపితం చేయడం లో నరేంద్ర మోడీ స్టటజీ తో బీహార్ ఎన్నికల్లో బీజేపీ ఎన్డి ఏ కూటమి విజయ సూచిక అని నాగారం మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు నాగరాజు యాదవ్ అన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్ర రెడ్డి మాజీ ఎక్స్ జడ్పిటిసి మునిగంటి సురేష్, రవీందర్ రెడ్డి, నక్కా శ్రీనివాస్ గౌడ్,జూపల్లి నరేష్, పోతాం శెట్టి వెంకటేశ్వర రావు,జాంగా రెడ్డి, వెంకటేష్ మరియు జిల్లా సీనియర్ నాయకులు మున్సిపల్ కార్యకర్తలు పెద్ద ఎత్తు న పాల్గొనడం జరిగింది.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు పట్టం బీసీ వాదానికి ప్రజల బలమైన తోడు

**- నవీన్ యాదవ్ ఘన విజయంశౌ% బిఆర్ఎస్ అసత్య ప్రచారాన్ని తిప్పి కొట్టిన ప్రజలు.**
**- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి కొనసాగిస్తుంది.**
**- దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్. జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్.**





**వాస్తవ తెలంగాణ న్యూస్/** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టి బీసీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు ఘన విజయం దక్కడం ప్రజల్లో కాంగ్రెస్‌పై ఉన్న విశ్వాసాన్ని మరోసారి చాటిందని దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్ అన్నారు.అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలో నవీన్ యాదవ్ విజయాన్ని నాయకులు, కార్యకర్తలతో కలిసి టపాసులు పేల్చి, స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ అభ్యర్థులను ప్రకటించే వరకు ముందంజలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ తరువాత కాంగ్రెస్ పార్టీ బీసీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు టికెట్ ప్రకటించిన తరువాత వెనుకబడిందని తెలిపారు. "బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీ చూపిన చిత్తశుద్ధికి ప్రజలు స్పందించి,ఆదరించి బీసీ వాదాన్ని బలపరిచారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ పోలింగ్ ముందు వరకూ 'మేమే గెలుస్తున్నాం' అని చెప్పి, పోలింగ్ ముగిసిన వెంటనే కాంగ్రెస్‌పై ఆరోపణలు చేయడం వారి ఓటమిని ముందుగానే అంగీకరించినట్టే అయిందని తెలిపారు. సోషల్ మీడియాలో చేసిన అసత్య ప్రచారాలు ప్రజలను మభ్యపెట్టలేకపోయాయి" అని పేర్కొన్నారు.ప్రజలు అభివృద్ధి, ప్రజా పాలన పట్ల నిబద్ధత చూపుతున్న కాంగ్రెస్‌ను నమ్మారనీ, అందుకే విజయం ఖరారైందని పాతూరి వెంకటస్వామి గౌడ్, ఏలూరి కమలాకర్ అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి మోగిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ గుండా శంకర్, మాజీ సర్పంచ్ పెరిక మధు, మాజీ ఎంపిటిసి పాతూరి శ్రీనివాస్ గౌడ్, కూడా వెళ్లి దేవస్థానం డైరెక్టర్లు వెలుపుల యాదగిరి ముదిరాజ్, కడవెరుగు నాగరాజు, ఆత్మ కమిటీ డైరెక్టర్ షేర్ పల్లి స్వామి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు యాదవ్, మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత, మండల యూత్ అధ్యక్షులు అబ్బుల లోకేష్ గౌడ్,ఎస్సీ సెల్ అధ్యక్షులు కమటం మల్లేశం, ఉపాధ్యక్షులు పల్లె అనిల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి, బాల్తే వెంకటేశం, బొమ్మెర శ్రీధర్, ఉత్తం నరేష్, జీడిపల్లి రమేష్, బోయిని పరశురాములు, మారి దుబ్బరాజు, తిప్పనబోయిన స్వామి, తిప్పనబోయిన పున్నవ్వ తిప్పనబోయిన విజయ, పల్లె దేవానంద్ పెద్ద ఎత్తున నాయకులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఎన్నిక మాకు కొత్త ఉత్సాహాన్నిచ్చింది.. కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తమకు కొత్త ఉత్సాహం, బలాన్నిచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నయం బీఆర్ఎస్ ఒక్కటే అని ప్రజలు స్పష్టంగా తీర్పునిచ్చారని తెలిపారు. ఇది నిజంగా తమకు సానుకూలమైన అంశమని పేర్కొన్నారు. హైదరాబాద్ లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా .. నియోజకవర్గ స్థానిక నాయకత్వం అద్భుతంగా కష్టపడిందని అన్నారు. వారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత రాజకీయాలకు కొత్త అయినప్పటికీ అద్భుతంగా పనిచేశారని.. పోరాటం చేశారని అన్నారు. ఆమెకు అభినందనలు చెప్పారు. బీఆర్ఎస్ పార్టీకి ఓటేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.బీఆర్ఎస్ గత రెండేళ్లుగా ప్రధాన ప్రతిపక్షంగా తన పాత్రను అద్భుతంగా పోషించిందని కేటీఆర్ తెలిపారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం ముందు పెట్టడంలో బలంగా బీఆర్ఎస్ పనిచేస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇది కొనసాగుతుందని చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నిజాయతీగా కొట్లాడమని స్పష్టం చేశారు. ఎన్నికలు ఎలా జరిగాయో అందరికీ తెలుసని అన్నారు. ప్రతి సర్వేలో బీఆర్ఎస్ గెలుస్తుందని ఎలా చెప్పింది.. ఆఖరి మూడు రోజుల్లో ఏం జరిగిందో ప్రజలు చూశారని అన్నారు. అయినప్పటికీ ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నయం బీఆర్ఎస్‌నే అని ప్రజలు స్పష్టం చేశారని తెలిపారు.2014 నుంచి 2023 వరకు దాదాపు ఏడు ఉప ఎన్నికలు జరిగాయని కేటీఆర్ తెలిపారు.ఈ ఉప ఎన్నికల్లో అప్పటి ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన కాంగ్రెస్ ఒక్క ఉప ఎన్నికల్లో కూడా గెలవలేదని గుర్తుచేశారు. దాదాపు ఐదింటిలో తాము గెలిచామని అన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికలో కూడా ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఒకటి రెండు సీట్లు మాత్రమే వచ్చాయని తెలిపారు. ఈ ఎన్నికల్లో ప్రజల తరఫున కవ్వించేందుకు యత్నించినా కూడా సమన్వయం పాటించామని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశామో కూడా తెలిపామని అన్నారు. 5328 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని లెక్కలతో సహా ప్రజల ముందు పెట్టామని అన్నారు. కాంగ్రెస్ ఎగ్గొట్టిన వాటిని కూడా లెక్కలతో సహా ఇంటింటికీ తీసుకెళ్లామని తెలిపారు.



వాదనను బలంగా వినిపించామని కేటీఆర్ తెలిపారు. ప్రజా సమస్యలను, ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వ వైఫల్యాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లామని పేర్కొన్నారు. హామీల ఎగవేతను బాకీ కార్డుల రూపంలో ప్రధాన చర్చనీయాంశంగా చేయగలిగామని అన్నారు. ఇది బీఆర్ఎస్ సాధించిన విజయమని స్పష్టం చేశారు.డైవర్షన్ రాజకీయాలు చేయలేదఎన్నికల్లో లబ్ధి కోసం కులం, మతం పేరుతో డైవర్షన్ రాజకీయాలు చేయలేదని కేటీఆర్ తెలిపారు. బూతులు అస్సలు మాట్లాడలేదని పేర్కొన్నారు. హుందాగా కేవలం ప్రజాసమస్యలపై మాత్రమే కొట్లాడామని తెలిపారు. జనాలకు అవసరమైన పాయింట్లను మాత్రమే చర్చకు పెట్టామని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఎంత

# బీహార్ ఎన్నికల్లో అఖండ విజయం బీజేపీ ఎన్డిఏ కూటమి సొంతం

**- నాగరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో బిజెపి సంబరాలు**



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ. బీహార్ రాష్ట్రం లో ఎన్నికల ఫలితాలు చూస్తుంటే నరేంద్ర మోడీ పట్ల ప్రజలు విశ్వాసం మరింత పెరిగి నందున నరేంద్ర మోడీ మరింత బాధ్యత యుతంగా భారతదేశంలో ఏకతాటిపైకి తేవడానికి సమిష్టి కృషి చేస్తున్నారు. అలాగే రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కూడా సత్తా చాటుతామని చంద్రరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలియజేశారు. నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశం లో రైతాంగాన్ని , శ్రామిక రంగాన్ని, మహిళా శక్తి, దేశ ఆర్థిక వ్యవస్థను బలోపితం చేయడం లో నరేంద్ర మోడీ స్టటజీ తో బీహార్ ఎన్నికల్లో బీజేపీ ఎన్డి ఏ కూటమి విజయ సూచిక అని నాగారం మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు నాగరాజు యాదవ్ అన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్ర రెడ్డి మాజీ ఎక్స్ జడ్పిటిసి మునిగంటి సురేష్, రవీందర్ రెడ్డి, నక్కా శ్రీనివాస్ గౌడ్,జూపల్లి నరేష్, పోతాం శెట్టి వెంకటేశ్వరరావు,జాంగా రెడ్డి, వెంకటేష్ మరియు జిల్లా సీనియర్ నాయకులు మున్సిపల్ కార్యకర్తలు పెద్ద ఎత్తు న పాల్గొనడం జరిగింది.

# నీ మనసు నాకు తెలుసు



భోజనం చేసి మంచం ఎక్కబోతుండగా సెల్ మోగింది. చేసింది పార్వతి. విశాఖపట్నం నుంచి. ఆత్రంగా ఆన్ చేశాడు శివ."చెప్పు!""గచ్చిబౌలీలోని ఓ పేరున్న సాఫ్ట్‌వేర్ కంపెనీ క్యాంపస్ సెలక్షన్స్‌లో నాకు ఉద్యోగం వచ్చింది. ఆ శుభవార్తను నీతో పంచుకుందామని చేశాను!""నీలాంటి తెలివిగల అమ్మాయిని వేలమందిలో ఒకదానిగా ఊహించలేను. నిన్ను ఓ ఉన్నత వ్యక్తిలా తీర్చిదిద్దాలనుకున్నాను!" ఫోన్ ఆఫ్ చేసేశాడు శివ.ఉదయం బ్రేక్‌ఫాస్ట్ టేబుల్ దగ్గర కొడుకుతో.. "రాత్రి మామయ్య ఫోన్ చేశాడురా శివా! పార్వతికి హైదరాబాద్‌లోనే ఉద్యోగం వచ్చిందట. ఆఖరి సంవత్సరం పరీక్షలు అవ్వాలి గదా! చేరేందుకు ఎలా లేదన్నా ఆరునెలలు పడుతుంది. ఈలోగా నీ హౌస్‌సర్జన్ పీరియడూ పూర్తవుతుంది. ఇక్కడ మంచి స్థలం చూస్తే హాస్పిటల్‌కు బిల్డింగ్ కట్టిస్తాను అంటున్నాడు!"చెప్పాడు చిదంబరం."నాన్నా! విషయం వచ్చింది కాబట్టి చెబుతున్నాను. నేను పుట్టిన గ్రామం సాయిరాంపురంలోనే వైద్యం చేయాలనుకుంటున్నాను. తాతయ్య ఆ ఊళ్లో పొలాలు కొన్నాడు, తోటలు కొన్నాడు. రాజభవనంలాంటి ఇల్లు కట్టించాడు. అన్నిటికీ మించి బతికి ఉన్నంతకాలం ఆ ఊరి ప్రజలంతా ఆయన్ను దేవుడిలా కొలిచేవారని నువ్వే చాలాసార్లు చెప్పావ్. అందుకే ఆ ఊళ్లో ఆయన పేరున ఆసుపత్రి ప్రారంభించాలనేది నా కోరిక!""మూడొందల గడపే ఉన్న ఆ ఊళ్లో ఉండలేకనే గదా నీ ఐదోఏట మనం హైదరాబాద్ వచ్చింది!" "ఊళ్లో మన పొలాల్ని, తోటల్నీ, ఇంటినీ.. ఇప్పటికీ అక్కడి వాళ్లంతా పోయిన దత్తాత్రేయుడు గారి ఆస్తులే అంటున్నారు గానీ, ఇప్పుడు వాటికి సొంతదారుడివైనా నీ పేరు ఎవరూ తలుచుకోవటం లేదు. కారణం?"కొడుకు మాటలకు ఆయనకు చికాకు వేసింది."వాటిని అనుభవిస్తున్నామేగానీ, ఊరి ప్రజలకు తాతయ్యలాగా మనమేమైనా సేవ చేశామా? మేలు చేశామా?""అక్కడ ప్రాక్టీస్ పెడితే నీకు బ్రేక్‌ఫాస్ట్‌కైనా సరిపడే ఆదాయం వస్తుందా?" "నేను ఆదాయం గురించి ఆలోచించటం లేదు. అక్కడ వైద్యం చేస్తూ ఆయన పేరును సువర్ణాక్షరాలతో లిఖించి, తరతరాలు గుర్తుంచుకునేలా చేయాలనేదే నా ఆకాంక్ష!"చిదంబరం విసురుగా లేచి, గొంతు పెంచి.. "అంటే.. లక్షలు పోసి చదివిన ఆ చదువును గంగపాలు చేస్తానంటావ్. అంతేనా?" అరుస్తున్నట్లుగా అన్నాడు. "తాతయ్య ఇచ్చిన ఆస్తిని పెట్టుబడిగా పెట్టి నాతో వ్యాపారం చేయిద్దామని అనుకుంటున్నావని నేనెప్పుడూ అనుకోలేదు!"ఆయన కళ్లు ఎర్రబడినాయి. ముక్కుల్లోనుంచి వెచ్చటి గాలి రాసాగింది."సంక్రాంతికి మనం సాయిరాంపురంలో కలుస్తున్నామా?".. పండుగ ఇంకో వారంరోజులు ఉందనగా పార్వతికి ఫోన్ చేసి అడిగాడు శివ. "నువ్వు వస్తున్నావో లేదో తెలియదు గానీ, నేను మాత్రం అమ్మా నాన్నలతో గడపటానికి వెళుతున్నాను!" కంఠంలో కోపం ఎంత నిగ్రహించుకున్నా ఆగటంలేదు. అందుకు కారణం.. అతను ఆ పల్లెటూరులో ఉండటానికే నిర్ణయించుకున్నట్లు స్పష్టంగా వారం రోజుల క్రితం ఫోన్ చేసినప్పుడు చెప్పటంతో. "కానీ, నేను నీకోసమే వద్దామనుకుంటున్నాను!" ఆమె కోపాన్ని తగ్గించాలి అన్నట్లుగా అన్నాడు. "అది ఆనందమే కానీ, నేను చదివిన చదువును వృథా చేస్తూ నువ్వు కోరినట్లుగా శాశ్వతంగా అక్కడే ఉండాలనుకోవటం జరగని పని!" మాటల్లో ఏ తడబాటు లేకుండా స్పష్టంగా చెప్పేసింది. "చదివిన చదువు ఎందుకు వృథా అవుతుంది.అది మన పిల్లల వృద్ధికి ఉపయోగపడదా?""అక్కడ ఉంటే వాళ్లకు చదువు రాకపోంగా అలవాటయ్యేది మట్టిలో దొర్లటమే!""నువ్వు పుట్టిందీ, నేను పుట్టిందీ ఆ మట్టిలోనే. నువ్వన్నదే నిజమైతే నేను డాక్టర్‌ను అయి ఉండేవాడిని కాదు, నువ్వు బీటెక్ చేసేదానివీ కాదు! దానికి కారణం మన తాతయ్య. అందుకు కృతజ్ఞతగా ఆయన పేరున మనం మన గ్రామాన్ని వృద్ధిలోకి తీసుకురావాలనేది నా ఉద్దేశం!" చిన్నగా అన్నాడు."ఇప్పటికీ మీ అమ్మానాన్నా అక్కడే ఉన్నారు. వారికి నువ్వు ఒక్కదానివే. ఊరి ప్రజలను వదిలేయ్, నిన్ను కన్నవారిభవిష్యత్తుకైనా తోడుగా ఉండాలని ఎందుకనుకోవు!""ఆడపిల్లకు భవిష్యత్తు అత్తగారిల్లే కానీ.. పుట్టిల్లు కాదు!" శివ నవ్వాడు."పోనీయ్.. భర్త ఉండే ఊరునైనా నీ ఊరే అనుకోలేవా?""నా భర్తకు నేను కావాలనుకుంటే నా బాటలోనే నడుస్తాడు!" రోషంగా అన్నది.ఆ రాత్రి వారి నడుమ జరిగిన మాటలు ఇద్దరి మనస్సులనూ ముళ్లలా గుచ్చుకుంటూనే ఉన్నాయి.సంక్రాంతికి రెండు రోజుల ముందే పార్వతి సాయిరాంపురం వచ్చింది. శివకూడా తల్లిదండ్రులతో కలిసి పండగకు వారం రోజులు అక్కడ గడిపేలా వచ్చాడు. వచ్చిన రోజు రాత్రే పదకొండు గంటలప్పుడు శివ పడుకున్న గదిలోకి వచ్చింది పార్వతి. నిద్ర పట్టక పుస్తకం చదువుకుంటున్న అతను ఆమెను విచిత్రంగా చూస్తూ తలెత్తి లేచాడు."చెప్పు!""చెప్పేందుకు ఏమున్నది. ఈ నాలుగు రోజులూ సర్వం మరిచి హాయిగా గడుపుదామని వచ్చాను. పెద్దవాళ్లకు మన నిర్ణయాలను చెప్పి వాళ్ల మనస్సులను కలుషితం చేయటం నాకిష్టంలేదు. ఇప్పుడు ఆ విష యాన్ని చర్చనీయాంశం చేయబోకు!" అని చెప్పి, ఎలా వచ్చిందో అలాగే అక్కడనుండి వెళ్లిపోయింది పార్వతి.చీకటి ఇంకా దోబూచులాడుతుండగానే వీధులన్నీ భోగి మంటలతో చల్లటి వాతావరణాన్ని వేడెక్కిస్తున్నాయి. పార్వతిని నిద్రలేపుతూనే.. "ఒంటికి నలుగు పెట్టుకో! తలంటి పోసుకుందువుగాని!" అని అత్తయ్య అనటంతో.. ముఖం కడుక్కుని అందుకు సిద్ధమైంది.పాలేరు దొడ్లో రాళ్ల పొయ్యిమీద

# గట్టిగా సమాధానం ఇచ్చిన జూబ్లీహిల్స్ ప్రజలు



**హైదరాబాద్, నవంబర్ 14:** నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తల నమ్మకాన్ని వమ్ము చేయనని జూబ్లీహిల్స్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం నవీన్ యాదవ్ శుక్రవారం యూసుఫ్‌గూడలో విలేకర్లతో మాట్లాడుతూ.. అధిక బడ్జెట్ తీసుకువచ్చి.. జూబ్లీహిల్స్‌ను మరింత అభివృద్ధి చేస్తానని నియోజకవర్గ ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు. భారీ మెజార్టీతో తనను జూబ్లీహిల్స్ ప్రజలు గెలిపించారన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలుపించినందుకు ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు పాదాభివందనం చేస్తున్నట్లు చెప్పారు.ఎంతో కష్టపడి జూబ్లీహిల్స్ కార్యకర్తలు తనను గెలిపించుకున్నారని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధే తన ఎజెండా అని పేర్కొన్నారు. అయితే గతంలో బీఆర్ఎస్ పార్టీ గెలిచిన సమయంలో కక్షపూరిత రాజకీయాలు చేశారని గుర్తు చేశారు. కానీ తాను అలాంటి రాజకీయాలు చెయ్యనన్నారు. అందరినీ కలుపుకుని వెళ్లి.. మన ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని ప్రకటించారు. మన ప్రాంత సమస్యలు రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తానని తెలిపారు.తనను, తన కుటుంబం వ్యక్తిత్వాన్ని దెబ్బతీస్తూ ఓట్లు అడిగారని.. అందుకు జూబ్లీహిల్స్ ప్రజలు గట్టిగా సమాధానం ఇచ్చారన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయంపై బీఆర్ఎస్ చేసిన ఆరోపణలను ఈ సందర్భంగా ఆయన ఖండించారు. తప్పుడు మాటలని నవీన్ యాదవ్ వ్యాఖ్యానించారు.మరోవైపు.. ఈ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించడంపై బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత మండిపడ్డారు. అధికార కాంగ్రెస్ దౌర్జన్యాలు, రిగ్గింగ్ వల్లే ఆ పార్టీ అభ్యర్థికి ఈ విజయం సొంతమైందంటూ విమర్శించారు. నేపథ్యంలో నవీన్ యాదవ్ పై విధంగా స్పందించారు

# రాజ్యాంగ భద్రత కల్పించాకే 'స్థానికం' నిర్వహించాలి



**హైదరాబాద్:** బీసీలకు కల్పించిన 42శాతం రిజర్వేషన్లను రాజ్యాంగ బద్ధంగా అమలు చేసిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ జేఏసీ చైర్మన్, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. పార్టీల పరంగా 42శాతం రిజర్వేషన్లు బీసీలకు అవసరం లేదని చట్టబద్ధంగానే అమలు చేయాలని ఆయన కోరారు. రిజర్వేషన్లను అడ్డుకుంటే బీసీ వ్యతిరేకులకు తగిన గుణ పాఠం చెబుతామని ఆయన హెచ్చరించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ నీలా వెంకటేష్ ఆధ్వర్యంలో గురువారం బర్కత్‌పుర అరుణా స్టూడియో నుంచి విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. బీసీ సంఘాల నేతలు సి.రాజేందర్, టి.రాజ్‌కుమార్, పగిళ్ల సతీష్, శివయాదవ్, వంశీకృష్ణ, బానాల అజయ్ తదితరులు పాల్గొన్నారు.16న న్యాయసాధన దీక్ష42శాతం బీసీ రిజర్వేషన్ల సాధనకు ఈ నెల 16న ఇందిరాపార్కు వద్ద న్యాయసాధన దీక్ష నిర్వహిస్తున్నట్లు బీసీ జేఏసీ చైర్మన్, ఎంపీ ఆర్ కృష్ణయ్య పేర్కొన్నారు. గురువారం కాచిగూడలో 14 బీసీ సంఘాల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ఈనెల 20న జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాలు అన్ని పట్టణాలలో నిరాహార దీక్షలు, ధర్నాలు, ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.అలాగే, జనవరిలో పరేడ్‌గ్రౌండ్‌లో 5లక్షల మందితో బీసీల భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ సభకు ప్రధాని మోదీని ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ నీలా వెంకటేష్, బీసీ యువజన సంఘం రాష్ట్ర అంజి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో బీసీ సంఘాల నేతలు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కాంగ్రెస్ నేతలు నిబంధనలని తుంగలో తొక్కారు: కేటీఆర్



**హైదరాబాద్, నవంబరు14 :** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితాల ()పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఉప ఎన్నిక తీర్పును తాము స్వాగతిస్తున్నామని వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తమకు ఓటేసిన జూబ్లీహిల్స్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికలు ఎలా జరిగాయో అందరికీ తెలుసునని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత చివరి వరకు పోరాటం చేశారని ప్రశంసించారు. (శుక్రవారం) తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు మాజీమంత్రి కేటీఆర్.రాజకీయాలకు కొత్త అయినా సునీత గట్టిగా నిలబడ్డారని కొనియాడారు. బీఆర్ఎస్ గెలుస్తుందని పలు సర్వేలు చెప్పాయని గుర్తుచేశారు. ఆఖరి మూడు రోజులు ఏం జరిగిందో అందరికీ తెలుసునని విమర్శించారు. కాంగ్రెస్‌కి ప్రత్యామ్నాయం బీఆర్ఎస్ అని ఈ ఉపఎన్నిక ద్వారా స్పష్టమైందని పేర్కొన్నారు. ఈ ఉపఎన్నిక తమకు కొత్త ఉత్సాహం, బలం ఇచ్చిందని నొక్కిచెప్పారు. తాము ఉప ఎన్నికలో ఆశించింది దక్కలేదని.. అలాగని నిరుత్సాహం లేదని తెలిపారు మాజీమంత్రి కేటీఆర్.ఉప ఎన్నికలో అధికార కాంగ్రెస్‌కు తాము గట్టి పోటీ ఇచ్చామని ఉద్ఘాటించారు. బీఆర్ఎస్‌కి 38 శాతం పైగా ఓటింగ్ వచ్చిందని వివరించారు. డిపాజిట్ కోల్పోయిన పార్టీ కూడా ఉంది కదా..? అని ఎద్దేవా చేశారు. దొంగ ఓట్లు వేస్తున్నారని ఎన్నికల కమిషన్‌కి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా.. ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఉపఎన్నికలో కాంగ్రెస్ నేతలు నిబంధనలని తుంగలో తొక్కారని మాజీమంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఓటమితో కుంగిపోం.'బైపోల్స్ ఓటమితో కుంగిపోయేది లేదు. ప్రతిపక్షపాత్ర పోషిస్తున్నందున ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తాం. గులాబీ పార్టీ కేడర్‌కు ధన్యవాదాలు. మా అభ్యర్థి మాగంటి సునీత ధైర్యంగా కొట్లాడారు. బైపోల్స్‌లో నిజాయతీగా గెలవటానికే కొట్లాడాం. ఉప ఎన్నిక ఉత్సాహాన్ని ఇచ్చింది. 2014 నుంచి 2023 వరకు జరిగిన ఏడు ఉప ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ గెలవలేదు. కానీ 2023 సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ప్రభుత్వంలో ఉన్నవారు అసభ్యంగా మాట్లాడినా సంయమనం పాటించాం. అన్ని రకాల అక్రమాలకు అధికార కాంగ్రెస్ పాల్పడింది. ఉప ఎన్నికల నేపథ్యంలో ఆర్ఎస్ బ్రదర్స్ మిత్రమండలి వర్కౌట్ అయింది. కాంగ్రెస్, బీజేపీలు ఎలా సహకరించుకున్నాయో చూశాం. గులాబీ కేడర్ నిరాశ పడాల్సిన అవసరం లేదు. గోడకు కొట్టిన బంతి మాదిరిగా వెనక్కి వస్తాం. కాంగ్రెస్ బిహార్‌లో ఉనికి కోల్పోయింది' అని ఎద్దేవా చేశారు మాజీ మంత్రి కేటీఆర్హరీ శ్రావుకి ప్రత్యేక ధన్యవాదాలు..'తండ్రిని కోల్పోయి కూడా ఇంటి నుంచి పనిచేసిన మాజీ మంత్రి హరీశ్‌రావుకి ప్రత్యేక ధన్యవాదాలు. మా ఎమ్మెల్సీ రవీందర్‌రావు సొంత అన్న చనిపోయినా బైపోల్స్ కోసం గట్టిగా పనిచేశారు. బైపోల్స్‌లో ఓటమిని సమీక్షించుకుంటాం. లిస్ట్‌లో ఉండి .. స్థానికంగా లేని ఓటర్లే జూబ్లీహిల్స్‌లో ఎక్కువగా ఉన్నారు. దొంగ ఓట్లను కట్టడి చేయటానికి ఎలక్షన్ కమిషన్ ఏమీ చేయలేకపోయింది. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి మార్చుకుంటుందో లేదో చూడాలి. శని, ఆదివారాల్లో హైడ్రా పేదల ఇళ్లు కూలగొట్టడం ఆపాలి. పార్టీ ఫిరాయించిన బెంగాల్ ఎమ్మెల్యే ముకుల్ రాయ్‌ను హైకోర్టు డిస్ క్వాలిఫై చేసింది. తెలంగాణలో కూడా ఫిరాయింపు ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు రావడం ఖాయం. ఉప ఎన్నికలను ఎదుర్కోవడానికి బీఆర్ఎస్ రెడీగా ఉంది. ఒక ఉప ఎన్నికకే వెంకటగిరి గల్లీల్లో తిరిగిన ముఖ్యమంత్రి.. పది ఉప ఎన్నికలు వస్తే ఎక్కడ తిరుగుతారో చూద్దాం' అని మాజీ మంత్రి కేటీఆర్ సెటైర్లు గుప్పించారు.

# ఏదేమైనా ప్రజాస్వామ్యాన్ని గౌరవిద్దాం



**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం అవిశ్రాం తంగా కృషి చేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలందరికీ, ప్రజలందరికీ బీఆర్ఎస్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అభినందనలు తెలిపా రు.అధికార కాంగ్రెస్ పార్టీ అఘాయి త్యాలు చేసినా, ఎన్ని అవకతవకలకు పాల్పడినా, ఎన్ని ఘోరాలకు తెగించి నా, తప్పుడు కేసులు బనాయించి, రౌడీలతో బెదిరించినా. భయపడకుం డా నిలబడిన ప్రతి కార్యకర్త ఈ ఎన్నికల్లో నైతికంగా విజేతే అని ఆయన పేర్కొన్నారు. 20 వేల దొంగ ఓట్లు ఉన్నాయని, కాంగ్రెస్ నాయకుల ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై ఫిర్యాదు చేసినా, దొంగ ఓటర్లను దొరకపట్టి అప్పజెప్పినా.. ఎన్నికల కమీషన్, పోలీసు యంత్రా ంగం ఎలా పనిచేసిందో కళ్లారా చూశాం అని తెలిపారు. ఏదేమైనా ప్రజాస్వామ్యాన్ని గౌరవిద్దాం ఆయన పేర్కొన్నారు. నవీన్ యాదవ్‌కు అభినందనలు. జై తెలంగాణ అని ఆర్ఎస్పీ నినదించారు.

# రిగ్గింగ్ చేసి గెలిచిన కాంగ్రెస్: మాగంటి సునీత



**హైదరాబాద్, నవంబర్ 14:** జూబ్లీహిల్స్‌లో రౌడీయిజంతో ఉప ఎన్నిక జరిగిందని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో అప్రజాస్వామ్యంగా జరిగిన ఎన్నిక ఇది అని ఆమె అభివర్ణించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపొందారు. ఈ నేపథ్యంలో మాగంటి సునీత తనదైన శైలిలో స్పందించారు. ప్రజలను భయపెట్టి ఓట్లు వేయించుకున్నారంటూ కాంగ్రెస్ పార్టీ నేతలపై ఆమె మండిపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని విమర్శించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రిగ్గింగ్ చేసి గెలిచిందంటూ తీవ్ర విమర్శలు చేశారు. ఈ ఉప ఎన్నిక నిర్వహణలో ఎన్నికల సంఘం (ఈసీ) విఫలమైందన్నారు. కాంగ్రెస్‌ది అసలు గెలుపే కాదని.. నైతికంగా తానే గెలిచానని ఈ సందర్భంగా మాగంటి సునీత స్పష్టం చేశారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్.. 24, 658 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ప్రతి రౌండ్‌లోనూ కాంగ్రెస్ ఆధిక్యాన్ని ప్రదర్శించింది. ఇక ఈ ఉపఎన్నికలో బీజేపీ డిపాజిట్ గల్లంత యింది.ఈ ఏడాది జూన్ 8వ తేదీన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నేత మాగంటి గోపినాథ్ తీవ్ర అనారోగ్యంతో మరణించారు. దీంతో ఈ నియోజకవర్గం ఉప ఎన్నిక అనివా ర్యమైంది. ఈ నేపథ్యంలో నవంబర్ 11వ తేదీన ఈ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ శుక్రవారం అంటే.. నవంబర్ 14వ తేదీన జరిగింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ ఘన విజయ ం సాధించారు. ఎగ్జిట్ పోల్స్ సర్వేలో సైతం కాంగ్రెస్ పార్టీకే విజయావకాశాలు ఉన్నాయని వెల్లడించిన విషయం విదితమే.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ ఓటమి



**హైదరాబాద్, నవంబర్ 14:**తెలంగాణలో రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తూ, జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక ఫలితం వెలువడిన వెంటనే తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎ స్ అధినేత కేసీఆర్ కుమార్తె కవిత ఎక్స్ ( ట్విట్టర్) వేదికగా చేసిన ఒకే ఒక్క పోస్ట్ రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఉప ఎన్నిక ఫలితం అధికారిక ంగా కాంగ్రెస్‌కు అనుకూలంగా వచ్చిన వెంటనే.. ఆమె 'కర్మ హిట్స్ బ్యాక్' అంటూ ట్వీట్ చేశారు.ఈ ట్వీట్ సాధారణ స్పందన కాదని.. బీఆర్ఎస్ పార్టీ అంతర్గత రాజకీయాలపై కవిత చేసిన సంచలన వ్యాఖ్యగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కవిత చేసిన పోస్ట్, బీఆర్ఎస్ పార్టీలోని ఒక వర్గానికి, ముఖ్యంగా పార్టీలో తమకు తగిన గౌరవం దక్కలేదని భావిస్తున్న కవిత వర్గానికి మధ్య నెలకొన్న అంతర్గత విభేదాలకు అద్దం పడుతున్నట్లు తెలుస్తోంది.కవిత 'కర్మ' ప్రస్తావన ద్వారా.. పార్టీలో జరుగుతున్న కొన్ని తప్పుడు నిర్ణయాలు.. అనైతిక రాజకీయాల పర్యవసానమే ఈ ఓటమని సూచించినట్లుగా ఉంది. పార్టీలో కొత్త నాయకత్వం రావాల్సిన అవసరం ఉందని ఆమె పరోక్షంగా ఈ ట్వీట్ ద్వారా పార్టీ అధిష్టానానికి, కేసీఆర్‌కు సంకేతం పంపినట్లుగా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కవిత తన రాజకీయ ప్రయాణంలో ఎదుర్కొన్న అంతర్గత ఒడిదుడుకులకు.. ఈ జూబ్లీహిల్స్ ఓటమి ఒక రకంగా తమ ప్రత్యర్థులకు తగిన జవాబు అని ఆమె భావించి ఉండవచ్చు. కాంగ్రెస్ గెలుపు అధికార పార్టీకి బలాన్ని ఇవ్వగా, బీఆర్ఎస్‌లో మాత్రం ఓటమికి బాధ్యులు ఎవరు అనే చర్చను.. అంతర్గత కలహాలను ఈ 'కర్మ హిట్స్ బ్యాక్' ట్వీట్ మరింత పెంచింది.

# అవే కాంగ్రెస్‌ను గెలిపించాయ్ జూబ్లీహిల్స్ ఫలితంపై మంత్రి సీతక్క



**హైదరాబాద్, నవంబర్ 14:** జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ గెలుపు దాదాపు ఖాయమవడంతో ఆ పార్టీ నేతలు సంబరాలు చేసుకుంటున్నారు. ఇక జూబ్లీహిల్స్ ఫలితంపై మంత్రి సీతక్క ఏబీఎన్-ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. ఎవరేమి చేశారో జూబ్లీహిల్స్ ప్రజలకు తెలుసన్నారు. 10 ఏళ్ల ఏమి చేయలేని బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేసినా కూడా ప్రజలు విశ్వసించలేదని అన్నారు. మంత్రివర్గం, కార్యకర్తలు ప్రజలతో ఉన్నారని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థి పక్కా లోకల్ బీసీ బిడ్డ అని.. అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ సెంటిమెంట్‌ను రగిలించినా కూడా ప్రజలు విశ్వసించలేదని తెలిపారు.మాగంటి గోపీనాథ్ సతీమణి, పిల్లలను ముందు పెట్టినా కూడా ప్రజలు విశ్వసించలేదన్నారు. గతంలో పీజేఆర్ చేసిన అభివృద్ధి ప్రజలకు తెలుసని చెప్పుకొచ్చారు. కేటీఆర్ బుల్డోజింగ్ అని ప్రచారం చేసినా ప్రజలు నమ్మలేదన్నారు. తాము ఎవరిని బుల్డోజ్ చేయలేదని స్పష్టం చేశారు. నగరం మునిగిపోకుండా ఉండేందుకు ప్రజల ప్రయోజనాల దృష్టిలో హైడ్రాను ఏర్పాటు చేశామని వెల్లడించారు. నవీన్ యాదవ్‌కు ప్రజలు అవకాశం ఇచ్చారని తెలిపారు.హైదరాబాద్‌లో బీఆర్ఎస్ అభివృద్ధి చేయలేదని విమర్శించారు. డ్రగ్స్ క్లబ్స్ పబ్స్‌ను కేటీఆర్ తెచ్చారని ఆరోపించారు. వాటికి ముగింపు పలకాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించుకున్నారని అన్నారు. అందుకే ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారని తెలిపారు. తాము చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలే కాంగ్రెస్‌ను గెలిపించాయని అన్నారు. సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు తమ గెలుపు మంత్రాలుగా పనిచేశాయన్నారు. సీఎం, కాంగ్రెస్ ప్రభుత్వ పని తీరుకు ఈ విజయం ఫలితమన్నారు. బీఆర్ఎస్ తప్పుడు ప్రచారానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని మంత్రి సీతక్క వ్యాఖ్యలు చేశారు.

# జూబ్లీహిల్స్ గెలుపుతో జోష్ స్పీడ్ పెంచనున్న సీఎం




**హైదరాబాద్, నవంబర్ 14:** జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డివ్యూహం ఫలించింది. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు దిశగా ముందుకు దూసుకెళున్నారు. అయితే ఈ ఎన్నికలకు సంబంధించి చివరి వారం వరకు కాంగ్రెస్ నేతల్లో కాన్ఫిడెన్స్ కనిపించని పరిస్థితి. ఈ క్రమంలో రంగంలోకి దిగిన ముఖ్యమంత్రి రేవంత్ చివరి వారంలో ఏం చేయాలో దిశానిర్దేశం చేయడంతో పాటు.. స్వయంగా ప్రచారం చేయడం హస్తం నేతల్లో జోష్‌ను నింపింది. పోల్ మేనేజ్మెంట్‌పై బూత్ ఏజెంట్లకు, బూత్ ఇంచార్జీలకు సీఎం సందేశం ఇచ్చారు. మొత్తానికి తనపై ఇన్ని రోజులుగా వస్తున్న విమర్శలకు రేవంత్ గెలుపుతో సమాధానం చెప్పారు. జూబ్లీహిల్స్ గెలుపుతో ముఖ్యమంత్రి మరింత స్ట్రాంగ్‌గా నిలవనున్నారు. ఇకపై సీఎం రేవంత్ గేరు మార్చి స్పీడ్ పెంచనున్నారు.మరోవైపు జూబ్లీహిల్స్ ఉపఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతోంది. మొదట పోస్టల్ బ్యాలెట్‌లో కాంగ్రెస్ ఆధిక్యం కనపబరచగా.. ఆ తరువాత ఒక్కో రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ మెజార్టీతో దూసుకెళ్తున్నారు. రౌండ్ రౌండ్‌కు కాంగ్రెస్ లీడ్ పెరుగుతూ వస్తోంది. మొదటి రౌండ్ - 47, రౌండవ రౌండ్‌లో 2995, మూడవ రౌండ్‌లో 2843, నాల్గవ రౌండ్‌లో 3547 ఓట్లు ఇలా ఒక్కో రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి ఆధిక్యంలో ఉన్నారు. చివరకు ఏడో రౌండ్ ముగిసిన తర్వాత 19 వేలకు ఓట్లకు పైగా స్పష్టమైన ఆధిక్యంతో కాంగ్రెస్ పార్టీ ముందంజలో ఉంది.ఇక కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు దాదాపు ఖాయమవడంతో ఆ పార్టీ నేతలు సంబరాలు చేసుకునేందుకు సిద్ధమవుతున్నారు. టపాసులు పేలుస్తూ, డ్యాన్స్ చేస్తూ కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు. జూబ్లీహిల్స్ క్లబ్ నుంచి ఉప ఎన్నికల ఫలితాలను మంత్రులు పొన్నం ప్రభాకర్,వివేక్ వెంకట్ స్వామి, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు,కార్పొరేషన్ చైర్మన్లు, ఇతర ముఖ్య నేతలు సమీక్షిస్తున్నారు. ఒక్కో రౌండ్‌లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీ వస్తుండడంతో మంత్రులు , ఎమ్మెల్యేలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# వణికిస్తున్న చలి గ్రేటర్‌లో 14.4 డిగ్రీలు



**హైదరాబాద్:** ఈశాన్యం వైపు నుంచి వీస్తున్న గాలుల ప్రభావంతో రాత్రి సమయంలో ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయి కంటే తక్కువకు పడిపోతున్నాయి. దీంతో గ్రేటర్‌వాసులను చలి గజగజా వణికిస్తోంది. వణికిస్తున్న చలిఈ క్రమంలోనే బుధవారం రాత్రి నుంచి గురువారం ఉదయం వరకు నగరంలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 14.4డిగ్రీలు, గురువారం ఉదయం నుంచి రాత్రి వరకు గరిష్ఠ ఉష్ణోగ్రతలు 30.2డిగ్రీలు, గాలిలో తేమ 36శాతంగా నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. రానున్న మరో రెండు రోజులు చలి తీవ్రత మరింత పెరిగే అవకాశాలున్నట్లు అధికారులు తెలిపారు.

# బిహార్ ప్రజలు మోదీపై మరోసారి విశ్వాసం చూపించారు: పీయూష్ గోయల్



**విశాఖపట్నం ,నవంబరు14 :** బిహార్ ఎన్నికల ఫలితాలపై కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీపై బిహార్ ప్రజలు మరోసారి విశ్వాసం చూపించారని ఉద్ఘాటించారు. మోదీపై ప్రజలు విశ్వాసం ఉంచారనడానికి బిహార్‌లో వస్తున్న ఫలితాలే నిదర్శనమని నొక్కిచెప్పారు. బిహార్ ఎన్నికల ఫలితాలు కూడా వస్తున్నాయని.. ప్రజలు భారీ విజయం అందిచబోతున్నారని జోస్యం చెప్పారు.ప్రధాని మోదీపై నమ్మకం ఉంచి, ఎన్డీఏకు పట్టం కడుతున్న బీహార్ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు.శు క్రవారం) విశాఖపట్నంలోని సీఐఐ పెట్టుబడుల సదస్సులో పీయూష్ గోయల్ పాల్గొని ప్రసంగించారు. ఎన్డీఏ కూటమి 181 సీట్లు సాధించటం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బిహార్ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌కు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు పీయూష్ గోయల్.

# ఎన్నికల ఫలితాలపై పవన్ రియాక్షన్



**అమరావతి, నవంబర్ 14:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రజల విశ్వాసం మరోసారి రుజువు అయిందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. బిహార్ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించిందని పేర్కొన్నారు. శుక్రవారం నాడు బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, తెలంగాణలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో అమరావతిలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోనే దేశ సమగ్రాభివృద్ధి, సుస్థిర పాలన సాధ్యమని దేశ ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు. ఈ విషయం బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయంతో మరోసారి స్పష్టమైందని తెలిపారు. ఆ రాష్ట్రంలో ఎన్డీయే కూటమి సాధించిన స్థానాలు మోదీ నాయకత్వంపై ప్రజలకు ఉన్న అచంచల విశ్వాసానికి తార్కాణాలని అభివర్ణించారు. ఇంతటి విజయానికి కారకులైన నరేంద్ర మోడీకి పవన్ కల్యాణ్ మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు.బిహార్ ముఖ్యమంత్రిగా సుదీర్ఘ కాలంగా సేవలందిస్తున్న నితీశ్ కుమార్ పట్ల ఆ రాష్ట్ర ప్రజలకు ఉన్న అభిమానం చెక్కు చెదరలేదన్నారు. ఆ రాష్ట్రంలో విద్య, వైద్య ప్రమాణాలను మెరుగుపరచి, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ముందుకు వెళ్లారని చెప్పారు. బిహార్‌లో ఈ విజయానికి కారకులైన కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా, బిహార్ సీఎం నితీశ్ కుమార్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాలకు ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు.

మరోవైపు జూబ్లీ హిల్స్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌కు డిప్యూటీ సీఎం పవన్ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఎన్నికలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన అభినందనలు తెలిపారు. ఎర్రచందనం అక్రమ రవాణాను అడ్డుకున్న ప్రజలను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభినందించారు. ఎర్రచందనాన్ని అక్రమంగా తరలిస్తున్న స్మగ్లర్ల వాహనాన్ని అప్పినపల్లి గ్రామస్తులు వెంబడించి మరీ పట్టుకున్నారు. దీంతో అప్పినపల్లి గ్రామస్తుల ధైర్యాన్ని పవన్ మెచ్చుకున్నారు. పవన్ స్ఫూర్తితోనే స్మగ్లర్లను పట్టుకున్నామని ప్రజలు చెప్పుకొచ్చారు. ఈ వివరాలను డిప్యూటీ సీఎం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు.(శు క్రవారం) ఉదయం తిరుపతి ఫ్లయింగ్ స్క్వాడ్ పులిచర్ల వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఒక టవెరా వాహనం అనుమానాస్పదంగా దూసుకువెళ్లింది. అటవీ అధికారులు ఆ వాహనాన్ని వెంబడించగా వారు బెంగళూరు వైపు వేగంగా వెళ్లిపోయారు. మార్గమధ్యంలో వాహనం నుంచి దూకి ఇద్దరు వ్యక్తులు పరారయ్యారు. వాహనంలో ఉన్న డ్రైవర్ వేగంగా నడుపుకొంటూ ముందుకు వెళ్లాడు. అయితే అటవీ శాఖ అధికారులు ఇచ్చిన సమాచారంతో చిత్తూరు జిల్లా, అప్పినపల్లి గ్రామస్తులు ఆ వాహనాన్ని వెంబడించారు.దీంతో డ్రైవర్ కూడా వాహనాన్ని ఒక పక్కన ఆపి పారిపోయాడు. అటవీశాఖ అధికారులు, పోలీసులు ఆ వాహనాన్ని తనిఖీ చేయగా అక్రమంగా తరలిస్తున్న 10 ఎర్రచందనం దుంగలు దొరికాయి. ఎర్రచందనం దొంగల ఆటకట్టించే క్రమంలో గ్రామస్తులు చూపిన చొరవ, ధైర్యాన్ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మెచ్చుకున్నారు. అలాగే అటవీశాఖ అధికారులు, పోలీసులను పవన్ కళ్యాణ్ అభినందించారు.


# టీటీడీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.కోటి విరాళం



**తిరుమల :** ఆపద మొక్కులవాడు వేంకటేశ్వరస్వామి కొలువుదీరిన తిరుమలఆలయానికి భక్తులు విరివిగా విరాళాలు సమర్పించుకుంటున్నారు. శుక్రవారం విజయ వాడకు చెందిన మోనిష్ వెంకట సత్య ప్రకాష్ అనే భక్తుడు టీటీడీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.కోటి విరాళం గా అందించారు.ఈ మేరకు దాత తరపున ప్రతినిధి భూషణ్ తిరుమలలోని చైర్మన్ క్యాంపు కార్యాలయంలో టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడుకు విరాళం డీడీని అందజేశారు.కొనసాగుతున్న భక్తుల రద్దీతిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో 24 కంపార్టుమెంట్లు నిండిపోయాయి. టోకెన్లు లేని భక్తులకు 12 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 62,129 మంది భక్తులు దర్శించుకోగా 21,026 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు మొక్కుల ద్వారా చెల్లించుకున్న కానుకల వల్ల హుండీకి రూ. 4.13 ఆదాయం వస్తుందని వివరించారు.

# ఏపీలో పెట్టుబడులకు రిలయెన్స్ గ్రీన్ సిగ్నల్

**విశాఖపట్నం, నవంబర్ 14:** విశాఖ వేదికగా జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు సందర్భంగా వివిధ సంస్థలకు చెందిన ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరుసగా భేటీలు నిర్వహిస్తున్నారు. రిలయెన్స్ ఇండస్ట్రీ సంస్థ ఈడీ ఎంఎస్ ప్రసాద్, ఆర్ఐఎల్ సౌతిండియా మెంటార్ మాధవరావుతో ముఖ్య మంత్రి సమావేశమయ్యారు. ఏపీలో పెట్టుబడులకు సంబంధించి కీలక అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు రిలయెన్స్ సంస్థ అంగీకారం తెలిపింది. ఏఐ డేటా సెంటర్, సోలార్ పవర్ ప్లాంట్, గ్రీన్ ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్క్ ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. ఏపీపై నమ్మకం ఉంచి... భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టిన ముఖేష్ అంబానీకి సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు.ఒక జీడబ్ల్యూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్ ఏర్పాటుకు రిలయెన్స్ ముందుకు వచ్చింది. ప్రపంచంలో అత్యంత అధునాతనమైన జీపీయూలు, టీపీయూలు, ఏఐ ప్రాసెసర్లను



హోస్ట్ చేసేలా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్‌ను రిలయెన్స్ ఏర్పాటు చేయనుంది. జామ్‌నగర్‌లో ఉన్న రిలయెన్స్ గిగావాట్ - స్థాయి ఏఐ డేటా సెంటర్‌కు అనుబంధంగా ఏపీలో పని చేసేలా ఏఐ - డేటా సెంటర్‌ను రిలయెన్స్ సంస్థ ఏర్పాటు చేయనుంది.జామ్ నగర్, ఏపీలోని రెండు ఏఐ డేటా సెంటర్లతో ఆసియాలోనే అత్యంత బలమైన ఏఐ మౌలిక సదుపాయాల నెట్‌వర్క్‌లలో ఒకటిగా రిలయెన్స్ ఏఐ డేటా సెంటర్ రూపుదిద్దుకోనుంది. ఏపీలో ఏర్పాటు చేయబోతున్న ఏఐ డేటా సెంటర్ కోసం 6 జీడబ్ల్యూపీ సౌర విద్యుత్ ప్రాజెక్టును రిలయెన్స్ ఏర్పాటు చేయనుంది. కర్నూలులో 170 ఎకరాల్లో గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్క్‌ను ప్రపంచ స్థాయి ఆటోమేటెడ్ సౌకర్యంతో నిర్మించడానికి రిలయన్స్ ముందుకు వచ్చింది. రిలయెన్స్ పెడుతున్న ఈ భారీ పెట్టుబడుల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది ఉద్యోగాలకు అవకాశాలు రానున్నాయి.

# కేతిరెడ్డి పెద్దారెడ్డిపై కేసు నమోదు చేసిన తాడిపత్రి పోలీసులు



**తాడిపత్రి :** తాడిపత్రి కి చెందిన వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నెల 12వ తేదీ బుధవారం నాడు పోలీసుల సమక్షంలో టీడీపీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేశారని కేతిరెడ్డిపై తాడిపత్రి పోలీసులు కేసు నమోదు చేశారు.ఏపీలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 12వ తేదీన వైసీపీ సమన్వయకర్త కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఆ నిరసన ర్యాలీని పోలీసులు, టీడీపీ నాయకులు అడ్డుకోవడంతో తాడిపత్రిలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ సమయంలో పోలీసులు తీరును తప్పుబట్టడమే కాకుండా, టీడీపీ నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారని టీడీపీ కౌన్సిలర్ మల్లికార్జున తాడిపత్రి పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు 296, 79, 351(2), 351(3) సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు.కేతిరెడ్డి పెద్దారెడ్డిపై కేసు నమోదు చేయడంపై వైసీపీ నాయకులు తీవ్రంగా స్పంది ంచారు. తాడిపత్రి పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆమె ఆరోపించారు. తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరిని టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి దూషించినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని గుర్తుచేశారు. నమోదు చేసేందుకు పోలీసులు వెనకడుగు వేశారని విమర్శించారు.

# ఇదే సరైన సమయం రండి పెట్టుబడులు పెట్టండి

**విశాఖపట్నం, నవంబర్ 14:** 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ.. ప్రధాని మోడీ నేతృత్వంలో ఆర్థిక ంగా సుసంపన్నమైన దేశంగా భారత్ ఎదుగుతోందన్నారు. సంప ద సృష్టిస్తేనే ప్రపంచంలో పేదరిక నిర్మూలన సాధ్యం అవుత ుందన్నారు. ఏపీలో సుపరిపాలన, అత్యుత్తమ విధానాలనే సీఎం చంద్రబాబు ప్రభుత్వం ఆచరిస్తోందని తెలిపారు. అభివృద్ధికి - సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు రోల్ మోడల్ అని చెప్పుకొచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమ ంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాద్‌ను గ్లోబల్ ఐటీ కేంద్రంగా తీర్చిదిద్దార న్నారు.రాష్ట్ర విభజన తర్వాత కూడా ఏపీని అభివృద్ధి చేయడానికి అంతే శ్రద్ధ చూపిస్తున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు సాధించడానికి చంద్రబాబు.. పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులను ఒప్పిస్తున్నారన్నారు. విశాఖలో నిర్వహిస్తున్న పెట్టుబడుల సదస్సు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. దేశం, రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి పనిచేస్తున్నాయన్నారు. జీఎస్టీ సంస్కరణలు, మౌలిక సదుపాయాల కల్పన వంటివి దేశాభివృద్ధి దోహదం



చేస్తున్నాయని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్, బ్లూ, అగ్రి ఎకనామి ఇలా వేర్వేరు రంగాల్లో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఏపీలో ఉన్నాయని ఉపరాష్ట్రపతి వెల్లడించారు.ఇ-గవర్నెన్సు, డిజిటల్ ఇన్ ఫ్రా ద్వారా వేగంగా సేవలు అందుతున్నాయన్నారు. టెక్నాలజీ నాలెడ్జి డ్రివెన్ ఎకానమీ సాధించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయని తెలిపారు. దేశంలోనూ, ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ఇదే సరైన సమయం అంటూ ఉపరాష్ట్రపతి అందరికీ పిలుపునిచ్చారు. వచ్చే రెండు మూడేళ్లలో 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలుస్తుందన్నారు. అలాగే అతిపెద్ద స్టార్టప్ ఎకో సిస్టంగానూ భారత్ ఎదుగుతుందని పేర్కొన్నారు. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పాదనతో ఇంధన రంగంలో స్వయం సమృద్ధి సాధిస్తామన్నారు. ప్రతీ దేశంతోనూ భారత్ మైత్రినే కోరుకుంటుందని.. అంతా కలిసి ఎదుగుదాం అనే భావన భారతదేశానిది అని అన్నారు. ఇతరులకు నష్టం కలిగించటం కాదు, ప్రయోజనం కల్పించటం ద్వారా అభివృద్ధి సాధించాలనేది భారత్ నినాదమని భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ స్పష్టం చేశారు.


# గ్లోబల్ ట్రేడ్ గేట్ వేగా విశాఖ నిలుస్తోంది

విజనరీ సీఎం చంద్రబాబు ఉన్న ఏపీలో పుట్టిన ప్రతీ బిడ్డా అదృష్టవంతుడేనని... వారి భవిష్యత్ అంతా ఉజ్వలమైనదేనని కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ వ్యాఖ్యానించారు. (శుక్రవారం) విశాఖపట్న ంలోని సీఐఐ పెట్టుబడుల సదస్సులో పీయూష్ గోయల్ పాల్గొని ప్రసం గించారు. ఏపీ అభివృద్ధి గురించి మాత్రమే కాదని.. యావత్ భారతదేశం అభివృద్ధి గురించి సీఎం చంద్రబాబు ఆలోచిస్తారని ప్రశంసించారు. గ్లోబల్ ట్రేడ్ గేట్ వేగా విశాఖపట్నం నిలుస్తోందని ఉద్ఘాటించారు. స్టీల్ ఉత్పత్తి, ఆక్వా రంగాల్లో ఈ ప్రాంతం ప్రసిద్ధి చెందిందని అభివర్ణించారు. 2047 స్వర్ణాంధ్ర విజన్‌తో ఏపీ సాంకేతికంగా, ఆర్థికంగా బలోపేతం అవుతోందని వివరించారు.2047 నాటికి సుసంపన్నమైన దేశంగా భారత్ అవతరిస్తుందని చెప్పుకొచ్చారు. టెక్నాలజీ ద్వారా ఈ సుసంపన్న తను సాధిస్తామని పేర్కొన్నారు. టెక్నాలజీ డెమొక్రటైజేషన్ అనే విధానాన్ని పాటిస్తూ అందరికీ దానిని చేరువ చేస్తున్నామని వివరించారు. భారత్ తెచ్చిన డిజిటల్ పేమెంట్ విధానం ఇప్పుడు చాలా దేశాలు అనుసరిస్తున్నాయని తెలిపారు. 30 బిలియన్



డాలర్ల విలువైన పెట్టుబడులతో సెమీ కండక్టర్ పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు పీయూష్ గోయల్104 శాటిలైట్లను ఒకేసారి అంతరిక్షంలోకి పంపిన దేశంగా సాంకేతి కతను ప్రజలకు దగ్గర చేస్తున్నామని నొక్కిచెప్పారు. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుని ఆ దిశగా పనిచేస్తున్నామని వివరించారు. ఇంజినీరింగ్ నైపుణ్యాలు ఉన్న భారత యువత ప్రపంచ వ్యాప్తంగా సేవలు అందిస్తున్నారని తెలిపారు. వసుదైక కుటుంబం అనే భారతీయ భావనను కోవిడ్ సమయంలో 110 దేశాలకు వ్యాక్సిన్ సరఫరా చేసి నిరూపించామని ఉద్ఘాటించారు. స్వేచ్ఛా వాణిజ్యం కోసం వివిధ దేశాలతో ఒప్పందాలు చేసుకుని దానికి అనుగుణ ంగా వాణిజ్య బంధాలను బలోపేతం చేస్తున్నా మని వివరించారు పీయూష్ గోయల్.డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ దిశగా, జీఎస్టీ సంస్కరణలతో ప్రజలంఇదరికీ ఆర్థిక అభివృద్ధి దిశగా పయనిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్త ంగా భిన్నమైన పరిస్థితులు ఉన్నా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను పెద్దఎత్తున భారత్ ఆకర్షిస్తూనే ఉందని వివరించారు. అత్యంత పారదర్శకమైన విధానంలో వాణిజ్యం ఉండాలని తాము కోరుకుంటున్నామని పేర్కొన్నారు. సీఐఐ సదస్సులతో సరికొత్త పెట్టుబడులు, ఆలోచనలు, ఆవిష్కరణలు రావటం అభినంద నీయమని అన్నారు. వాణిజ్య ప్రదర్శనలకు, ఎగ్జిబిషన్లు, సదస్సులకు వీలుగా ఢిల్లీలో భారత్ మండపం ఉన్నట్లే ఆంధ్రా మండపం నిర్మించడానికి తాము సిద్ధంగా ఉన్నామని పీయూష్ గోయల్ స్పష్టం చేశారు


# రెండు వైపులా యుద్ధానికి సిద్ధం



**న్యూఢిల్లీ :** భారత్, అఫ్ఘానిస్థాన్‌తో రెండు వైపులా యుద్ధం చేయడానికి పాకిస్థాన్ సిద్ధమని ఆ దేశ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ ప్రకటించారు. న్యూఢిల్లీలోని ఎర్ర కోట సమీపంలో ఇటీవల కారు పేలుడు సంభవించి 13 మంది మరణించడం, పాక్ నుంచి ఉగ్ర కార్యకలాపాలు సాగిస్తున్న జైషే మొహమ్మద్‌కు సంబంధించిన ఉగ్రవాది ఈ దాడి చేసినట్లు భద్రతా దళాలు వెల్లడించాయి.ఈ నేపథ్యంలో ఆసిఫ్ పై వ్యాఖ్యలు చేశారు. ఆసిఫ్ మాట్లాడుతూ భారత్, అఫ్ఘాన్ సరిహద్దులను ఎదుర్కొనడానికి తాము సిద్ధమని చెప్పారు. భారత్, అఫ్ఘాన్ ఏదైనా దుస్సాహసానికి పాల్పడితే అదే రీతిలో వాటికి బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

# ట్రంప్‌కు క్షమాపణలు చెప్పిన బీబీసీ


**లండన్:** అమెరికా అధ్యక్షుడు డోనాల్ట్ ట్రంప్‌కు .. ప్రఖ్యాత మీడియా సంస్థ బీబీసీ క్షమాపణలు చెప్పింది. ట్రంప్ ప్రసంగాన్ని తప్పుగా ఎడిట్ చేసి ప్రసారం చేసినట్లు బీబీసీపై ఆరోపణలు ఉన్నాయి. 2021 జనవరి 6వ తేదీన ఆయన చేసిన ప్రసంగాన్ని బీసీసీ ఛానల్‌లో ప్రసారం చేయడం వల్లే క్యాపిటల్ హిల్‌లో అల్లర్లు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. అయితే దీనికి సంబంధించి కొన్ని రోజుల క్రితం బీసీసీలో ఉద్యోగం చేస్తున్న ఇద్దరు ఉన్నత వ్యక్తులు రాజీనామా చేసిన విషయం తెలిసిందే. తమ ప్రోగ్రామ్‌తో ట్రంప్ పేరుప్రఖ్యాతలకు నష్టం కలిగేలా ప్రవర్తించలేదని బీసీసీ వెల్లడించింది. ట్రంప్ దాఖలు చేసిన బిలియన్ డాలర్ల నష్టపరిహారం కేసును బీబీసీ తోసిపుచ్చింది.ఈ నేపథ్యంలో బీసీసీ చైర్మెన్ సమిర్ షా .. వైట్‌హౌజ్‌కు ప్రత్యేకంగా






లేఖ రాశారు. ట్రంప్ ప్రసంగాన్ని ఎడిట్ చేసిన అంశంలో తనతో పాటు సంస్థ క్షమాపణలు చెబుతున్నట్లు పేర్కొన్నారు. తాము ప్రసారం చేసిన ఆ వివాదాస్పద డాక్యుమెంటరీని మళ్లీ ప్రసారం చేసే ప్రణాళిక లేదని బీసీసీ వెల్లడించింది. తాము ఎడిట్ చేసిన ట్రంప్ ప్రసంగం తప్పుదోవ పట్టించే రీతిలో ఉన్నట్లు అంగీకరిస్తున్నామని బీసీసీ చెప్పింది.క్షమాపణలు చెప్పాలని ట్రంప్ లాయర్ ఇటీవల బీబీసీకి లేఖ రాశారు. లేదంటే బిలియన్ డాలర్ల నష్టపరిహారం కేసు నమోదు చేయనున్నట్లు హెచ్చరించారు. దీంతో బీబీసీ సంస్థ వెనక్కి తగ్గింది. పనోరమా కరెంట్ అఫైర్స్ సిరీస్‌లో బీసీసీ ట్రంప్ ప్రసంగాన్ని ప్రసారం చేసిన విషయం తెలిసిందే..

# బుమ్రా ధాటికి దక్షిణాఫ్రికా విలవిల తొలి రోజు టీమిండియాదే






సొంతగడ్డపై మరో టెస్టు సిరీస్‌పై గురిపెట్టిన జట్టు ఆ దిశగా అడుగులు వేస్తోంది. ఈడెన్ గార్డెన్స్‌లో ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ విజేత దక్షిణాఫ్రికాను టీమిండియా వణికించింది. తొలి టెస్టులో జస్ప్రీత్ బుమ్రా(35-27) నిప్పులు చెరగడంతో సఫారీలను 159కే ఆలౌట్ చేసిన భారత్ తొలి రోజు పైచేయి సాధించింది. అనంతరం ఇన్నింగ్స్ ఆరంభించిన గిల్ సేన వికెట్ కోల్పోయి 37 రన్స్ చేసింది. ఆట ముగిసే సరికి ఓపెనర్ కేఎల్ రాహుల్(13 నాటౌట్), వాషింగ్టన్ సుందర్(6 నాటౌట్) లు క్రీజులో ఉన్నారు.ఇంగ్లండ్ పర్యటనలో సిరీస్ సమం చేసిన టీమిండియా సొంతగడ్డపై జోరు చూపిస్తోంది. వెస్టిండీస్‌ను వైట్‌వాష్ చేసిన భారత్ ఈసారి డబ్ల్యూటీసీ విజేత దక్షిణిఫ్రికాను రెండొందలలోపే కుప్పకూల్చింది. పేస్ ట్రాక్ మీద ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా(5-27) రెచ్చిపోవడంతో సఫారీలు డగౌట్‌కు క్యూ కట్టారు. బుమ్రాకు కుల్దీప్ యాదవ్ తోడవ్వడంతో పర్యాటక జట్టు ఆలౌటయ్యింది. అనంతరం ఇన్నింగ్స్ ఆరంభించిన భారత్ ఓపెనర్ యశస్వీ జైస్వాల్(12) వికెట్ కోల్పోయింది.ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన వాషింగ్టన్ సుందర్(6 నాటౌట్), కేఎల్ రాహుల్(13 నాటౌట్) మరో వికెట్ పడనీయలేదు. అయితే.. వెలుతురు తగ్గిపోవడంతో త్వరగానే ఆటను ముగించారు. దాంతో.. తొలి ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టానికి 37 పరుగులు చేసిన టీమిండియా ఇంకా 122 పరుగులు వెనకబడి ఉంది.రికెల్టన్‌ను బౌల్డ్ చేసిటాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌ను ధాటిగా ఆరంభించింది. ఓపెనర్లు రియాన్ రికెల్టన్(23) ఎడెన్ మర్క్‌రమ్(31)లు ధనాధన్ ఆడుతూ భారత్‌పై ఒత్తిడి పెంచాలనుకున్నారు. తొలి వికెట్‌కు 57 రన్స్ జోడించిన ఈ ద్వయాన్ని జస్ప్రీత్ బుమ్రా విడదీసి వికెట్ల వేటకు తెరతీశాడు. మొదట రికెల్టన్‌ను బౌల్డ్ చేసిన యార్కర్ కింగ్ ఆ తర్వాత.. మర్క్‌రమ్‌ను పెవిలియన్ పంపాడు.ఆ తర్వాత కెప్టెన్ తెంబా బవుమా(3)ను కుల్దీప్ యాదవ్ బోల్తా కొట్టించాడు. 82కే మూడు వికెట్ల పడిన వేళ.. కుర్రాళ్లు టోనీ బ్రిట్జ్(24), ట్రిస్టన్ స్టబ్స్(15 నాటౌట్) సఫారీ టీమ్‌ను ఆదుకున్నారు. వీరిద్దరూ కీలక రన్స్ జోడించి స్కోర్ వంద దాటించారు. అయితే.. ఈ జోడీని విడదీసిన బుమ్రా.. ఆ తర్వాత మరో రెండు వికెట్లు తీసి దక్షిణాఫ్రికా పతనాన్ని శాసించాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా టెయిలెండర్ల సాయంతో స్టబ్స్ జట్టు స్కోర్ రెండొందలు దాటించాలనుకున్నాడు. కానీ.. హర్మర్, కేశవ్ మహరాజ్(0)లను ఔట్ చేసిన బుమ్రా 159కేసఫారీల ఇన్నింగ్స్ ముగించాడు.

# టీ20 వరల్డ్ కప్ ముందు భారత్‌కు గుడ్‌న్యూస్

వచ్చే ఏడాది టీ 20 వరల్డ్ కప్ 2026) జరగనుంది. తమ టైటిల్ ను నిలబెట్టుకోవాలని టీమిండియా(రెడీ అవుతోంది. ఈ క్రమంలోనే భారత్ ఓ గుడ్ న్యూస్ వచ్చింది. గాయం కారణంతో విశ్రాంతి తీసుకుంటున్న హార్దిక్ పాండ్యాటీ20 ప్రపంచ కప్‌కు చాలా ముందుగానే తిరిగి రావడానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఆసియా కప్ లో గాయం కారణంతో తరువాత జరిగిన మ్యాచులకు, ఆస్ట్రేలియా టూర్ కు దూరమైన సంగతి తెలిసిందే.ఆసియా కప్ 2025 సమయంలో హార్దిక్ పాండ్యా క్వాడ్రిసెప్స్ కండరాల గాయంతో జట్టుకు బిగ్ షాక్ తగిలిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి హార్దిక్ పాండ్యా పాకిస్తాన్‌తో జరిగిన కీలక ఫైనల్‌తో పాటు ఆస్ట్రేలియా పర్యటనకు దూరమయ్యాడు. ఆసియా కప్ 2025 సెమీ ఫైనల్లో శ్రీలంకతో జరిగిన మ్యాచ్ తర్వాత హార్దిక్ పాండ్యా తొలిసారిగా సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో బరోడా తరఫున ఆడనున్నాడు. ఈ దేశీయ టీ20 టోర్నీలో పాండ్యా మొదటి రెండు మ్యాచ్‌లకు అందుబాటులో ఉంటాడు. ఆ తర్వాత రాబోయే దక్షిణాఫ్రికాతో వన్డే, టీ20 సిరీస్‌లలో భారత జట్టులోకి తిరిగి వస్తాడు.హార్దిక్ పాండ్యా ప్రస్తుతం బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో కోలుకుంటున్నాడు. నవంబర్ 26న బెంగాల్‌తో జరిగే సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీ ప్రారంభ మ్యాచ్‌కు హార్దిక్ ఫిట్‌గా ఉంటాడని ఓ నివేదిక తెలిపింది. ఒకవేళ ఏమైనా ఆలస్యమైతే, నవంబర్ 28న పుదుచ్చేరితో జరిగే టోర్నమెంట్ రెండో మ్యాచ్ నాటికి ఈ ఆల్‌రౌండర్ ఖచ్చితంగా యాక్షన్‌లోకి తిరిగి వస్తాడనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. గాయం నుంచి కోలుకున్న తర్వాత పాండ్యాకు ఎటువంటి విశ్రాంతి ఉండదు. మరోవైపు హార్దిక్ పాండ్యా చివరగా ఆడిన ఆసియా కప్( 2025) టోర్నమెంట్ అతనికి అంతగా కలిసి రాలేదు. ఐదు మ్యాచ్‌ల్లో కేవలం 48 పరుగులు చేసి.. 4 వికెట్లు మాత్రమే తీయగలిగాడు.




# షమీని వదులుకుంటున్న సన్‌రైజర్స్

భారత సీనియర్ పేసర్ మహమ్మద్ షమీ గడ్డుకాలం ఎదుర్కొంటున్నాడు. ఫిట్‌నెస్ చాటుకున్నా సరే అతడికి జాతీయ జట్టులో చోటుదక్కడం లేదు. అసలే సెలెక్టర్ల తీరుతో విసిగిపోతున్న ఈ స్టార్ పేసర్‌కు ఐపీఎల్‌లోనూ షాక్ తగలనుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంఛైజీ అతడిని వదులుకునేందుకు సిద్ధమైంది. రిటెన్షన్ గడువు సమీపిస్తున్న వేళ షమీని ట్రేడ్ పద్ధతిని అమ్మేయాలని ఆరెంజ్ ఆర్మీ భావిస్తోంది. అనుభవజ్ఞుడైన షమీని కొనేందుకు లక్నో సూపర్ జెయింట్స్ ఆసక్తి చూపిస్తోంది. ఈ వెటరన్ కోసం ఇరు ఫ్రాంఛైజీల మధ్య చర్చలు నడుస్తున్నాయి. ధర ఫైనల్ అయిందంటే అధికారిక ప్రకటన రేపో మాపో రావడం ఖాయం.ఐపీఎల్ 19వ సీజన్‌కు రిటెన్షన్ గడువు నవంబర్ 15. శనివారం సాయంత్రం 3 గంటల లోపే అట్టిపెట్టుకుంటున్న ఆటగాళ్ల జాబితాను ఖరారు చేసే పనిలో నిమగ్నమయ్యాయి ఫ్రాంఛైజీలు. అందులో భాగంగానే ట్రేడ్ డీల్‌ను ఉపయోగించుకుంటున్నాయి పలు జట్లు. తమకు అవసరం లేని,, ఇతర ఫ్రాంఛైజీ కోరుకుంటున్న ఆటగాళ్లను స్వాప్ విధానంలో మార్చుకుంటున్నాయి.ఈ క్రమంలోనే పేస్ ఆల్‌రౌండర్ శార్దూల్ ఠాకూర్ ను ముంబై ఇండియన్స్‌కు రూ.2కోట్లకు అప్పగించిన లక్నో.. ఈసారి సన్‌రైజర్స్ నుంచి షమీని తీసుకోవాలనుకుంటోంది. నిరుడు వేలంలో అతడిని ఆరెంజ్ ఆర్మీ రూ10 కోట్లకు కొన్నది. సో.. ఇప్పుడు అంతే ధరకు షమీని లక్నోకు అమ్మాలని కావ్యా మారన్ టీమ్ అనుకుంటోంది. ప్రస్తుతం ఇరుజట్ల యజమానుల మధ్య చర్చలు జరుగుతున్నాయి. అదే మొత్తానికి అంగీకరిస్తే.. వచ్చే సీజన్‌లో షమీ లక్నో జెర్సీతో బరిలోకి దిగుతాడు. 18వ సీజన్లో హైదరాబాద్ తరపున ఆడిన షమీ 14 మ్యాచుల్లో 6 వికెట్లతో నిరాశపరిచాడు.రంజీ ట్రోఫీలో నిప్పులుసమాచారం లేదంటూ తనను పక్కన పెడుతున్న సెలెక్టర్ల వైఖరిని విమర్శిస్తూనే.. రంజీ ట్రోఫీలో షమీ నిప్పులు చెరుగుతున్నాడు. తన ఫిట్‌నెస్‌పై వస్తున్న తప్పుడు వార్తలకు చెక్ పెడుతూ వికెట్ల వేట కొనసాగిస్తున్నాడీ స్పీడ్‌స్టర్. ఉత్తరాఖండ్‌పై ఏడు



వికెట్లతో చెలరేగిన షమీ.. గుజరాత్‌పైనా విజృంభించాడు. చివరిరోజు ఐదు వికెట్లు తీసిన ఈ పేస్ గన్.. బెంగాల్‌కు అద్భుత విజయాన్ని అందించాడు. రెండో ఇన్నింగ్స్‌లో విజయం దిశగా సాగుతున్న ప్రత్యర్థిని షమీ దెబ్బకొట్టగా.. పన్నెండేళ్ల తర్వాత బెంగాల్ జట్టు గుజరాత్‌పై విజయాన్ని చవిచూసింది.

# ఈ దేశంలో వ్యాపారం కష్టమే అసోచామ్ తాజా నివేదికలో తేటతెల్లం



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, తమిళనాడు, కేరళ, పంజాబ్, హర్యానా, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, ఒడిషా, హిమాచల్ ప్రదేశ్, బీహార్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరాఖండ్, దాద్రా అండ్ నగర్ హవేలీ, గోవా, జమ్ముకశ్మీర్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో రెగ్యులేటరీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సమస్యల్ని అసోచామ్ తమ నివేదికలో ప్రధానంగా ప్రస్తావించడం గమనార్హం. భూమి, భవన-నిర్మాణ, కార్మిక, పర్యావరణ, వాణిజ్య, పన్నులు, మౌలిక సదుపాయాలు తదితర రంగాల్లో ఇబ్బందికర పరిస్థితులున్నట్టు తేల్చింది.సంక్లిష్టకర విధానపరమైన అడ్డంకులు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థ (ఎంఎస్ఎంఈ)ల అభివృద్ధికి ప్రతిబంధకాలుగా మారుతున్నాయి. దేశీయ వ్యాపార, పారిశ్రామిక సంఘం అసోచామ్ ఇప్పుడిదే చెప్తున్నది. 'భారతీయ రాష్ట్రాల్లో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' పేరిట గురువారం ఓ నివేదికను అసోచామ్ విడుదల చేసింది. రెగ్యులేటరీ జాప్యాలు, వ్యయాలు, ప్రభావవంతమైన సింగిల్ విండో వ్యవస్థల కొరత వంటివి ఎంఎస్ఎంఈల వ్యాపార నిర్వహణను కష్టతరం చేస్తున్నాయని పేర్కొన్నది.దేశంలోని ప్రధాన రాష్ట్రాల్లో కీలక రెగ్యులేటరీ, మౌలికపరమైన అడ్డంకులు వ్యాపార కార్యకలాపాలకు అవరోధాలుగా ఉన్నాయని అసోచామ్ తమ నివేదికలో స్పష్టం చేసింది. జీఎస్టీ సంబంధిత సమస్యలు, సంక్లిష్టమైన రిజిస్ట్రేషన్ ప్రక్రియలు, రిఫండ్‌లో ఆలస్యాలు, తరచూ ఐటీసీ వివాదాలు, ఈ-వే బిల్లుల వంటి రవాణా, విద్యుత్తు సరఫరా తదితర మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన ఇబ్బందులున్నాయని వివరించింది. ఇక కఠినమైన కంపెనీ చట్టాలు, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ నిబంధనలు, సర్టిఫికేషన్ జాప్యాలు, బయోటెక్ ప్రొడక్ట్స్‌కు ఎఫ్ఎస్ఎస్ఏఐ నిబంధనల్లో అస్పష్టత వంటివి ఎంఎస్ఎంఈలకు పెను భారంగా ఉన్నాయి.కాగా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో అమలవుతున్న వ్యవస్థలు గాడితప్పాయన్న అసోచామ్.. వెంటనే జవాబుదారీతనంతో కూడిన వ్యవస్థలతో వాటిని క్రమబద్ధీకరించాలని, మల్టీపుల్ విండోల స్థానంలో సింగిల్ విండో సిస్టమ్స్‌ను తీసుకురావాలని నొక్కిచెప్పింది. డిజిటలైజ్డ్, సమర్థవంతమైన సింగిల్ విండో వ్యవస్థలు రాష్ట్రాల్లో పెట్టుబడు లకు దోహదం చేస్తాయని గుర్తుచేసింది.

# అన్ని బ్యాంకుల చిరునామాలు మారిపోయాయి



తదుపరిసారి మీరు మీ బ్యాంక్ వెబ్‌సైట్‌ను తెరవడానికి ఆన్‌లైన్‌లో వెళ్ళినప్పుడు ఒక క్షణం ఆగండి. ఎందుకంటే మీ వేళ్లు అలవాటుగా అని టైప్ చేస్తుంటే ఈ విషయాన్ని తెలుసుకోవడం చాలా ముఖ్యం. దేశంలో ఆన్‌లైన్ బ్యాంకింగ్ పూర్తిగా మారిపోయింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తీసుకున్న ఒక పెద్ద, కఠినమైన నిర్ణయం తరువాత స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్‌తో సహా దేశంలోని దాదాపు అన్ని పెద్ద, చిన్న బ్యాంకులు తమ వెబ్‌సైట్ చిరునామాలను (డొమైన్ పేర్లు) మార్చాయి. సైబర్ మోసగాళ్ల నుండి మీరు కష్టపడి సంపాదించిన డబ్బును రక్షించుకోవడానికి ఇప్పటివరకు తీసుకున్న అతిపెద్ద చర్య ఇది.ఆ రైతులకు గుడ్‌న్యూస్.. ఒకేసారి రూ.4000 పీఎం కిసాన్ డబ్బులు!బ్యాంకులు తమ పురాతనమైన, ప్రసిద్ధ వెబ్‌సైట్‌లను ఎందుకు మార్చాయి? స్పష్టమైన సమాధానం ఏమిటంటే పెరుగుతున్న ఫిషింగ్ సంఘటనలు. ఫిషింగ్ అనేది ఒక రకమైన సైబర్ మోసం, దీనిలో నేరస్థులు మిమ్మల్ని లొంగిపోయేలా చేయడానికి మీ బ్యాంక్ వెబ్‌సైట్ లాగా కనిపించే నకిలీ వెబ్‌సైట్‌ను సృష్టిస్తారు. ఇప్పటివరకు, మోసగాళ్ళు 'లేదా 'వంటి చిరునామాతో మీ బ్యాంక్ లాగా కనిపించే నకిలీ వెబ్‌సైట్‌నులాగా సృష్టించేవారు. ఈ నకిలీ వెబ్‌సైట్‌లు రూపం, డిజైన్, లోగోలో ఒకేలా ఉండేవి. నేరస్థులు "మీ ఖాతా బ్లాక్ చేయబడింది," "మీ గడువు ముగిసింది," లేదా "మీరు రూ.50,000 లాటరీని గెలుచు కున్నారు" అని మీకు లేదా ఇమెయిల్ పంపుతారు. ఈ సందేశంలో లింక్ ఉంటుంది.ఒక కస్టమర్ భయాందోళన లేదా దురాశతో లింక్‌పై క్లిక్ చేసిన తర్వాత వారు అసలు వెబ్‌సైట్‌కు బదులుగా నకిలీ వెబ్‌సైట్‌కు మళ్ళిస్తారు. అక్కడ వారు తమ పనిని పూర్తి చేస్తున్నామని నమ్మి వారి నిజమైన యూజర్‌నేమ్, పాస్‌వర్డ్ , నమోదు చేస్తారు. ఈ గోప్యమైన సమాచారం అంతా మోసగా ళ్లకు చేరుతుంది.వారు మీ ఖాతాను వారి ఆధీనంలోకి తీసుకుంటారు. ఎవరైనా లేదా '. డొమైన్‌ను సులభంగా కొనుగోలు చేయగలరు. కాబట్టి నేరస్థులను ఆపడం కష్టం.కొత్త 'భద్రతా కవచం' మిమ్మల్ని ఎలా రక్షిస్తుంది?ఈ మోసపూరిత నెట్‌వర్క్‌ను ఛేదించడానికి డొమైన్‌ను అమలు చేసింది. ఇది ఎవరైనా ఆన్‌లైన్‌లో కొనుగోలు చేయగల సాధారణ డొమైన్ కాదు. వంటి డొమైన్‌లను ఏ వ్యక్తి లేదా కంపెనీ అయినా సులభంగా నమోదు చేసుకోవచ్చు. కానీ 'ను 'సూపర్ సెక్యూర్' లేదా 'హై-సెక్యూరిటీ జోన్' గా పరిగణిస్తారు. ఈ డొమైన్‌ను పొందడానికి బ్యాంకులు కఠినమైన ధృవీకరణ ప్రక్రియను నిర్వహించాలి. ఈ డొమైన్‌ను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి ప్రత్యక్ష అనుమతి పొంది, దాని అన్ని అవసరాలను తీర్చిన ఆర్థిక సంస్థలకు మాత్రమే కేటాయిస్తారు.దీని అర్థం ఏ మోసగాడు లేదా సైబర్ నేరస్థుడు '.' పేరును ఉపయోగించి నకిలీ వెబ్‌సైట్‌ను సృష్టించలేరు. ఈ డొమైన్ అనేది మీరు నిజమైన, ధృవీకరించిన, సురక్షితమైన బ్యాంకింగ్ పోర్టల్‌లో ఉన్నారని నిర్ధారించే హామీ. ఇది ప్రత్యేక గుర్తింపు కార్డుగా ఉంటుంది. ఇది భారతదేశంలోని ప్రభుత్వ వెబ్‌సైట్‌లకు లేదా ప్రామాణిక గుర్తింపు లాంటిది.

# గ్యాస్ దోపిడి చేస్తున్నారు రిలయన్స్ ఇండస్ట్రీస్‌పై తీవ్ర ఆరోపణలు




రిలయన్స్ ఇండస్ట్రీస్ ఆయిల్ అండ్ నేచరల్ గ్యాస్ కార్పొరేషన్‌బావుల నుండి సుమారు 1.55 బిలియన్ డాలర్ల విలువైన గ్యాస్‌ను దొంగిలించి ందని ఆరోపణలు ఎదుర్కొంటోంది. ఈ కేసు నవంబర్ 18న విచారణకు రానుంది. నివేదిక ప్రకారం.బాంబే హైకోర్టు నవంబర్ 4న కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసి, రిలయన్స్ ఇండస్ట్రీస్, దాని చైర్మన్ ముఖేష్ అంబానీపై దర్యాప్తు చేయాలని డిమాండ్ చేసింది.2004, 2014 మధ్య కృష్ణ గోదావరి బేసిన్‌లోని యాజమాన్యంలోని బ్లాకులలో రిలయన్స్ ఇండస్ట్రీస్ సైడ్‌వే బావులను తవ్వడం ద్వారా భారీ మోసానికి పాల్పడిందని పిటిషన్ ఆరోపించింది. దీని వలన క్షేత్రాల నుండి గ్యాస్ దొంగిలించబడి రిలయన్స్ బ్లాకులకు బదిలీ చేయబడింది. దొంగతనం, దుర్వినియోగం, నమ్మక ద్రోహం కింద రిలయన్స్, దాని డైరెక్టర్లపై కేసులు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించాలని పిటిషన్ కోర్టును కోరింది. కుట్ర ముంబైలో జరిగిందని, అందువల్ల దర్యాప్తు చేసే అధికార పరిధి ఉందని పిటిషనర్ వాదించారు. దొ ంగిలించబడిన గ్యాస్ విలువ 1.55 బిలియన్ డాలర్లకు పైగా ఉందని, దానితో పాటు 174.9 మిలియన్ డాలర్ల వడ్డీ కూడా ఉందని పేర్కొన్న కాంట్రాక్టులు, దర్యాప్తు నివేదికలు,.షా కమిటీ నివేదికతో సహా కేసుకు సంబంధించిన అన్ని పత్రాలను స్వాధీనం చేసుకోవాలని పిటిషనర్ కోర్టును కోరినట్లు నివేదిక పేర్కొంది. ఈ సమస్య కొత్తది కాదు. నమ్మక ద్రోహం కింద రిలయన్స్, దాని డైరెక్టర్లపై కేసులు నమోదు 2013లోనే గ్యాస్ దొంగతనాన్ని అనుమానించి ప్రభుత్వానికి నివేదిం చింది. అయితే రిలయన్స్ ఈ గ్యాస్ స్వభావరీత్యా వలస వెళు ్తుందని, అంటే ఇది సహజంగా ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి ప్రవహి స్తుంది, కాబట్టి దానిని తీయడం తప్పు కాదని వాదించింది.ఈ సం వత్సరం ప్రారంభంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ ఈ వివాదంలో మధ్య వర్తిత్వంలో గెలిచింది. అయితే ఫిబ్రవరి 14న ఢిల్లీ హైకోర్టు జారీ చేసిన ఒక ఉత్తర్వులో ఇది ప్రజా విధానానికి, భారతదేశ ప్రయోజనాలకు విర ద్ధమని పేర్కొంటూ ఈ నిర్ణయాన్ని రద్దు చేసింది. అమెరికన్ కన్సల్టెన్సీ సంస్థ డెగోలియర్ అండ్ మాక్‌నాటన్ నివేదిక రిలయన్స్ అనుమతి లేకుండా క్షేత్రాల నుండి గ్యాస్‌ను వెలికితీసిందని నిర్ధారించడం కూడా గమనించదగ్గ విషయం.

